


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 225 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 23 డిసెంబర్ 2025 | వెల : 4/-


### సోనియా, రాహుల్ గాంధీలకు
## ఢిల్లీ హైకోర్టు నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ కేసులో హైకోర్టు నోటీసులు
- ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరణ
- ట్రయల్ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన ఈడీ




### కర్ణాటకలో సీఎం మార్పును
## డిసైడ్ చేసేది ఆయనే

- కర్ణాటక నాయకత్వ మార్పుపై రాహుల్ గాంధీదే తుది నిర్ణయమని చెప్పిన సిద్ధరామయ్య
- అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ
- సీఎం మార్పుపై పదేపదే ప్రశ్నిస్తున్న మీడియాపై అసహనం వ్యక్తం చేసిన సీఎం
- డీకే శివకుమార్‌తో రాజన్న భేటీని సమర్థించిన ముఖ్యమంత్రి



## 'శాంతి' బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర

- దేశ అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించే 'శాంతి' బిల్లు
- దీంతో అణు పురోగతికి ఆటంకంగా ఉన్నాయంటూ కేంద్రం భావిస్తోన్న పాత అణు చట్టాలు రెండూ రద్దయ్యాయి.
- ప్రైవేట్ కంపెనీలు సహా జాయింట్ వెంచర్లు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నూతన అణు విద్యుత్ ప్లాంట్లను నిర్మించవచ్చు.





## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- సుక్మా జిల్లాలో ఆయుధ కర్మాగారం ధ్వంసం
- అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కుట్ర భగ్నం
- సుక్మా జిల్లా మీనాగట్టా అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలతోపాటు పోలీసులు కూంబింగ్
- ఆయుధాలను, సింగిల్ షాట్ రైఫిల్స్‌ను, డిటోనేటర్లను, భారీ పేలుడు పదార్థాలను పెద్ద ఎత్తున స్వాధీనం

## శబరిమలలో ఫుడ్ సేఫ్టీ డ్రైవ్



## త్వరలో తెలంగాణలోనూ
# ఎస్ఐఆర్



- 930 మంది ఓటర్లకు ఒక బీఎల్‌వో
- కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్
- త్వరలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్
- ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో అమలు
- వలస ఓటర్లు ఏదైనా ఒక ప్రాంతంలో ఓటింగ్‌ను కలిగి ఉండాలి
- ఓటరు నమోదులో ఆధార్ కార్డు ఒక ఆప్షన్ మాత్రమేనన్న సీఈసీ




హైదరాబాద్

త్వరలో తెలంగాణలోనూ ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఎస్ఐఆర్ జరగని అన్ని రాష్ట్రాల్లోనూ మూడో దశలో సర్వే ఉంటుందని ఆయన వెల్లడించారు. బిహార్‌లో ఎస్ఐఆర్ విజయవంతమైందని, ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో కొనసాగుతోందని చెప్పారు. బిహార్‌లో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రామాణికంగా తీసుకుని, తెలంగాణలోనూ బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) సర్వేను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎలాంటి ఫిర్యాదులు లేకుండా : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం బీఎల్‌వోలతో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా "దేశ ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌వోలే వెన్నెముక. మన దేశ ఎన్నికల వ్యవస్థ నిర్వహణను ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోంది. బిహార్‌లో ఎస్ఐఆర్ సర్వేను బీఎల్‌వోలు విజయవంతం చేసి, దేశానికి మార్గనిర్దేశం చేశారు. అక్కడ ఎసఐఆర్ నిర్వహించిన తర్వాత 7.5 కోట్ల - మిగతా3లో

### శాస్త్రీయంగానే సాగిన
## డివిజన్ల పునర్విభజన




- అందరికీ సమానంగా 4 సేవలు
- జీహెచ్ఎంసీలో విలీనమైన 27 స్థానిక పట్టణ సంస్థలు
- శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కలుపుకొని బృహత్ నగరంగా ఏర్పాటు
- పునర్విభజన శాస్త్రీయంగా జరిగిందని చెబుతున్న అధికారులు
- అందరికీ సమానంగానే సేవలు

## హోంగార్డ్ సెలక్షన్స్‌కు 8,000 మందికిపైగా హాజరు.. ఏకంగా రన్‌వేపై పరీక్ష

## కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎలా ఆడాలో సీఎం రేవంత్‌కు తెలుసు



- ప్రజలు ఎప్పుడో బీఆర్ఎస్‌ను ఫుట్‌బాల్ ఆడుకున్నారు
- అధికారం పోయిందని అక్కసుతో హరీష్ రావు మాట్లాడుతున్నారు
- హరీష్ రావుకు మించి తప్పుడు కూతలు, తప్పుడు మాటలు, గ్లోబల్ ప్రచారం ఎవరు చేయరు

## బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న హింస

- మరో విద్యార్థి నేతపై కాల్పులు
- ఎన్‌సీపీ నేత మహమ్మద్ షిక్దర్ తలపై కాల్పులు
- ఉస్మాన్ హాదీ హత్య తర్వాత పెరిగిపోయిన హింసాత్మక ఘటనలు
- ఫిబ్రవరి 2026 ఎన్నికల ముందు దేశంలో పెరుగుతున్న ఉద్రిక్తత





### హైదరాబాదులో ముగిసిన శీతాకాల విడిది...
## ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము


- ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది
- హైదరాబాద్ పర్యటన ముగించుకుని సోమవారం ఢిల్లీకి తిరుగుపయనం
- హకీంపేట ఎయిర్‌పోర్టులో వీడ్కోలు పలికిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి
- పర్యటనలో భాగంగా పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్రపతి

## కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలే

- కేసీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు.. ఉత్తమ్ స్ట్రాంగ్ వార్నింగ్
- తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం
- కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టింది
- పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసింది
- తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది
- రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్.


పెద్దపల్లి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. - మిగతా3లో



# 'శాంతి' బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర


అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించే సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. 'శాంతి' బిల్లుకు ఇటీవల రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారని కేంద్రం తాజాగా ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ బిల్లు పౌర అణు రంగాన్ని నియంత్రించే ప్రస్తుత చట్టాలన్నింటినీ విలీనం చేయడం సహా ప్రైవేట్ భాగస్వామ్యానికి మార్గం సుగమం చేయనుంది. దీంతో దేశంలో అణు అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నాయని కేంద్రం భావిస్తోన్న 1962 నాటి అణుశక్తి చట్టం, 2010 నాటి అణు బాధ్యత సంబంధిత చట్టాలు రద్దయాయి. కొత్త చట్టం ప్రకారం.. ప్రైవేట్ కంపెనీలు సహా జాయింట్ వెంచర్లు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నూతన అణు విద్యుత్ ప్లాంట్లను నిర్మించవచ్చు. అంతేకాకుండా వాటిని నిర్వహించుకునే వెసులుబాటు సహా సొంతం చేసుకునే లేదా తొలగించే అవకాశం కూడా ఉంటుంది. అయితే.. వ్యూహాత్మక, సున్నితమైన కార్యకలాపాలు మాత్రం రాష్ట్ర నియంత్రణలోనే ఉంటాయనే విషయాన్ని ఈ బిల్లు స్పష్టం చేస్తుంది. యురేనియం థోరియం వంటి తవ్వకాలు, ఐసోటోపిక్ విభజన పునరుత్పాదక ఇంధనాలు, అధిక స్థాయి రేడియోధార్మిక వ్యర్థాల నిర్వహణ, భారీ నీటి ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వ యాజమాన్య



సంస్థలు నిర్వహిస్తాయి. ఈ శాంతి బిల్లు అమలు దేశ పౌర అణు వ్యవస్థలో కీలక భూమిక పోషించనుంది. ప్రభుత్వం.. అణు ఇంధనానికి సంబంధించిన కీలక అంశాలను నియంత్రిస్తూనే విద్యుత్ ఉత్పత్తికి ప్రైవేట్ భాగస్వామ్యం కల్పించేందుకు వీలుంటుంది. ఈ బిల్లు ద్వారా.. ప్రైవేట్ రంగాలు సహా యువతకు అనేక అవకాశాలు కల్పిస్తాయని ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ(ౖవీ వీశీఎఱ) చెప్పిన విషయం తెలిసిందే. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు, నవకల్పనల మార్గంలో ముందడుగు వేసేందుకు, నిర్మాణాలు చేపట్టేందుకూ అత్యంత అనుకూలమని కూడా అన్నారు మోదీ.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

ఇప్పటికే ఆపరేషన్ కగార్‌తో కకావికలమైన మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలోని మావోయిస్టుల ఆయుధ కర్మాగారాన్ని భద్రతాబలగాలు, పోలీసులు సంయుక్తంగా ధ్వంసం చేశారు. దాంతో అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కుట్రను భగ్నంచేశారు. సుక్మా జిల్లా మీనాగట్టా అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలతోపాటు పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మావోయిస్టులు నిర్వహిస్తున్న ఆయుధ తయారీ కేంద్రాన్ని భద్రతాబలగాలు గుర్తించాయి. అందులో భారీ ఎత్తున ఉన్న ఆయుధాలను, సింగిల్ షాట్ రైఫిల్స్‌ను, డిటోనేటర్లను, భారీ పేలుడు పదార్థాలను పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. అలాగే భద్రతాదళాలే లక్ష్యంగా బాంబుల తయారీకి సంబంధించిన మెటీరియల్‌ను సైతం వారు పేల్చేశారు. 2026 మార్చి నెల ఆఖరులోపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందుకోసం మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో కేంద్ర భద్రతా బలగాలతోపాటు ఆ రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ



సందర్భంగా జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వందల సంఖ్యలో మావోయిస్టులను భద్రతా బలగాలు అరెస్ట్ చేశాయి. ఇక జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రభుత్వాల ఎదుట పలువురు మావోయిస్టులు లొంగిపోయారు.

## హైదరాబాదులో ముగిసిన శీతాకాల విడిది...

# ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము

హైదరాబాదులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది సోమవారంతో ముగిసింది. ఈ సాయంత్రం హైదరాబాద్ పర్యటనను ముగించుకుని ఆమె ఢిల్లీకి తిరుగుపయనమయ్యారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి. శివధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నత స్థాయి సివిల్, రక్షణ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రయాణం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి హకీంపేట ఎయిర్‌బేస్ వరకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, పలుచోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. శీతాకాల విడిది కోసం డిసెంబర్ 17న హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి, బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డిసెంబర్ 19న రామోజీ ఫిల్మ్ సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభించారు. 20న బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ 21వ వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. 21న రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోమ్' విందును ఏర్పాటు చేశారు. ప్రతి



ఏటా రాష్ట్రపతి శీతాకాల విడిది కోసం హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ సమయంలో రాష్ట్రపతి నిలయం నుంచే అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారు. 1860లో నిర్మించిన ఈ భవనం, 1948లో హైదరాబాద్ భారత్‌లో విలీనమైన తర్వాత రాష్ట్రపతి విడిది కేంద్రంగా మారింది.

## హోంగార్డ్ సెలక్షన్స్‌కు 8,000 మందికిపైగా హాజరు..

## ఏకంగా రన్‌వేపై పరీక్ష

**భువనేశ్వర్:** హోంగార్డ్ సెలక్షన్స్‌కు 8,000 మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. దీంతో అంత మందికి పరీక్ష నిర్వహించడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఏకంగా రన్‌వేపై వారికి రాత పరీక్ష నిర్వహించారు. (ౄఽఱంష్ట్ము వ×ఖుఎ ష్ట్రవశ్రీఽ శీఅ ఖఱతీతీఱజూ) ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సుమారు 200లోపు ఉన్న హోంగార్డుల పోస్టుల భర్తీకి అభ్యర్థులు అసాధారణ సంఖ్యలో దరఖాస్తు చేశారు. నియామక పరీక్ష కోసం 8,000 మందికిపైగా హాజరయ్యారు. కాగా, ఇంత భారీ సంఖ్యలో అభ్యర్థులకు పరీక్ష నిర్వహించడం పోలీస్ అధికారులకు సవాల్‌గా మారింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 16న ఉదయం వేళ ఏకంగా జమదర్‌పాలిలోని రన్‌వేపై అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించారు. దీంతో ఆ రన్‌వే పొడవునా వేలాది మంది అభ్యర్థులు వరుసగా కూర్చొని పరీక్ష రాశారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు, భద్రత కోసం భారీగా పోలీస్ అధికారులు, సిబ్బందిని మోహరించారు. అలాగే అభ్యర్థుల పరీక్షను డ్రోన్ల ద్వారా పర్యవేక్షించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మరోవైపు 187 హోంగార్డుల పోస్టుల భర్తీకి కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. అయితే ఉన్నత విద్యావంతులు వేల సంఖ్యలో దరఖాస్తు చేశారు. సంబల్‌పూర్ జిల్లాకు చెందిన గ్రాడ్యుయేట్లు, ఇంజినీర్లు, కంప్యూటర్ సైన్స్, ఎంసీఏ, ఎంబీఏ చదివినవారు, డిప్లొమా హోల్డర్లు, ఐటీఐ శిక్షణ పొందిన అభ్యర్థులు హోంగార్డు ఉద్యోగం కోసం పోటీ పడ్డారు.

## శబరిమలలో ఫుడ్ సేఫ్టీ డ్రైవ్

కేరళ శబరిమల సన్నిధానం పర్యవేక్షణకు అధికారులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. సన్నిధానం పరిసరాల్లోని షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఫుడ్ కాంప్లెక్స్‌లు ఇతర వ్యాపార సముదాయాలలో అధికారులు సేఫ్టీ డ్రైవ్ చేపట్టారు. పరిశుభ్రత లేకపోవడంతో పాటు సరైన నిబంధనలు పాటించిన వ్యాపార సముదాయాలకు జరిమానా విధించారు. అయ్యప్ప సన్నిధాన పవిత్రతను కాపాడడానికి దేవస్థానం బోర్టు కఠిన చర్యలు తీసుకుంటుంది. ఇది వరకే శబరిమలలో ప్లాస్టిక్ వాడకంపై పూర్తిగా నిషేదం విధించారు. ఈ నేపథ్యంలో శబరిమలలోని హోటళ్లు, ఫుడ్‌కోర్టులు, ఇతర వ్యాపార సముదాయాలలో అధికారులు సేఫ్టీ డ్రైవ్ చేపట్టారు. పరిశుభ్రత లేకుండా నిబంధనలకు అనుగుణంగా లేని వాటిపై దాదాపు రూ. 98 వేల జరిమానా విధించారు. భక్తులు రద్దీని దృష్టిని ఉంచుకొని అధిక ధరలకు వస్తువుల అమ్మడం, సరైన పరిశుభ్రత పాటించకపోవడం తదితర అంశాలను ఆరా తీశారు. ఆహార పదార్థల ధరలను పట్టికలో పొందుపర్చాలని వాటిని ఎట్టి పరిస్థితుల్లో అధిక ధరలకు అమ్మకూడదని తెలిపారు. చలి తీవ్రత దృష్ట్యా భక్తులకు కచ్చితంగా వేడినీటినే సరఫరా చేయాలని కూల్ వాటర్ ఇవ్వకూడదని తెలిపారు. అదే విధంగా దేవస్థానం ఉద్యోగస్థుల పేరుతో మోసం చేసే వారిపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు.



## సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు




నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరించింది. ఈ తీర్పును ఈడీ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. దీంతో రాహుల్, సోనియా గాంధీతో పాటు ఈ కేసులోని ఇతరులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపే ఏజేఎల్‌కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించింది. అందుకు బదులుగా ఏజేఎల్ కంపెనీ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుంది. అయితే ఈ వ్యవహారంలో సోనియా, రాహుల్, ఇతర కాంగ్రెస్ నేతలు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండేజ్, సుమన్ దూబే తదితరులు మనీలాండరింగ్‌కు పాల్ప డినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఏజేఎల్ కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకున్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన వాటా దారులుగా ఉన్నారు. ఈ సంస్థ కేవలం రూ.50 లక్షలు చెల్లించి ఏజేఎల్‌కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులు పొందారని ఈడీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.

## అటవీ భూముల ఆక్రమణ..

## సుమోటో కేసుగా స్వీకరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** ఉత్తరాఖండ్‌లో భారీ స్థాయిలో అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. ఆ అంశంపై దాఖలైన పిటీషన్‌ను ఇవాళ సుప్రీంకోర్టు స్వీకరించింది. అటవీ భూముల్ని ఆక్రమిస్తుంటే, స్థానిక రాష్ట్ర ప్రభుత్వం మూగ ప్రేక్షకుడిలా కూర్చున్నదని సుప్రీం ధర్మాసనం పేర్కొన్నది. అటవీ భూముల ఆక్రమణ కేసును సుమోటోగా స్వీకరిస్తున్నట్లు కోర్టు చెప్పింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌ను విచారించింది. ఎంక్వైరీ కమిటీ వేసి, ఆ రిపోర్టును సమర్పించాలని ఉత్తరాఖండ్ చీఫ్ సెక్రటరీని ధర్మాసనం ఆదేశించింది. కండ్ల ముందే అటవీ భూమిని లాగేసుకుంటుంటే, ఉత్తరాఖండ్ అధికారులు మూగ ప్రేక్షకుల్లా ఉండడం షాక్‌కు గురి చేస్తున్నదని, అందుకే దీన్ని సుమోటో కేసుగా స్వీకరిస్తున్నట్లు కోర్టు చెప్పింది. చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ కన్జర్వేషన్ సెక్రటరీ నివేదిక ఇచ్చే వరకు థార్డ్ పార్టీ ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దు అని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. నివాసిత ఇండ్ల మినహా ఖాళీ భూములను అటవీశాఖ తమ ఆధీనంలోకి తీసుకోవాలని కోర్టు తన ఆదేశాల్లో వెల్లడించింది. అనితా ఖండ్వాల్ దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు వాదనలు చేపట్టింది.



## కర్ణాటకలో సీఎం మార్పును డిసైడ్ చేసేది ఆయనే

కర్ణాటకలో ముఖ్యమంత్రి మా ర్పుపై కొనసాగుతున్న ఊహాగా నాలకు తెరదించేలా సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర సీఎం మార్పు రగడపై అగ్రనేత నేత రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికే తామంతా కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తన సొంతూరు మైసూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం మార్పుపై మీడియా పదేపదే చర్చించడంపై సిద్ధరామయ్య అసహనం వ్యక్తం చేశారు. "ఈ విషయంపై ఇన్ని ప్రశ్నలు ఎందుకు? నేను ఇప్పటికే శాసనసభలో దీని గురించి మాట్లాడాను. మళ్ళీ చర్చ అనవసరం" అని అన్నారు. తాను పూర్తికాలం సీఎంగా కొనసాగుతానని ఇటీవల అసెంబ్లీ వేదికగా ప్రకటించిన సిద్ధరామయ్య, తాజా వ్యాఖ్యలతో బంతిని అధిష్ఠానం కోర్టులోకి నెట్టారు. గతవారం మంత్రి కేఎన్ రాజన్న, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో భేటీ అయిన విషయంపై అడిగిన ప్రశ్నకు సిద్ధరామయ్య స్పందిస్తూ.. "డీకే శివకుమార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు. ఆయన్ను కలవడంలో తప్పేముంది?" అని ప్రశ్నించారు. మరోవైపు, సిద్ధరామయ్య, శివకుమార్ మధ్య ఆధిపత్య పోరుపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. కాంగ్రెస్ అధిష్ఠానానికి ఈ సమస్యను పరిష్కరించే సత్తా లేదని ఎద్దేవా చేస్తోంది. ఈ వారంలో డీకే శివకుమార్ ఢిల్లీ పర్యటనకు వెళ్లనుండటం, శనివారం జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి సిద్ధరామయ్యకు ఆహ్వానం అందే అవకాశం ఉండటంతో.. కర్ణాటక రాజకీయాలు మరింత వేడెక్కాయి.



## బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న హింస

బంగ్లాదేశ్‌లో హింసాకాండ కొనసాగుతూనే ఉంది. ప్రముఖ విద్యార్థి నేత ఉస్మాన్ హాదీ హత్యోదంతం మరిచిపోక ముందే, అదే పార్టీకి చెందిన మరో నాయకుడిపై హత్యాయత్నం జరిగింది. సోమవారం ఉదయం ఖుల్నా నగరంలో నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్‌సీపీ) నేత మహమ్మద్ మొతాలెబ్ షిక్దర్‌పై గుర్తుతెలియని దుండగులు కాల్పులు జరిపారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం, ఉదయం 11:45 గంటల సమయంలో దుండగులు షిక్దర్‌ను లక్ష్యంగా చేసుకుని కాల్చడంతో బుల్లెట్ ఆయన తలలోకి దూసుకెళ్లింది. వెంటనే ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని, చికిత్స అందిస్తున్నామని దర్యాప్తు అధికారి అనిమేష్ మొండల్ తెలిపారు. ఘటనపై విచారణ ప్రారంభించినట్లు వెల్లడించారు. గతవారం డిసెంబర్ 12న ఢాకాలో ఎన్‌సీపీకే చెందిన ప్రముఖ నేత షరీఫ్ ఉస్మాన్ హాదీని ముసుగులు ధరించిన దుండగులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. భారత వ్యతిరేక వ్యాఖ్యలతో గుర్తింపు పొందిన హాదీ, మాజీ ప్రధాని షేక్ హసీనాను గద్దె దించడానికి కారణమైన విద్యార్థి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆయన మరణం తర్వాత దేశవ్యాప్తంగా నిరసనలు, హింసాత్మక ఘటనలు చెలరేగాయి. ముఖ్యంగా మైనారిటీలపై దాడులు పెరిగాయి. గతేడాది జరిగిన భారీ విద్యార్థి నిరసనల నుంచి ఎన్‌సీపీ ఆవిర్భవించింది. 2026 ఫిబ్రవరిలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈ పార్టీ పోటీ చేయనుంది. ఈ నేపథ్యంలో వరుసగా విద్యార్థి నేతలపై జరుగుతున్న దాడులు దేశంలో తీవ్ర రాజకీయ అస్థిరతకు, ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి.

# శాస్త్రీయంగానే సాగిన డివిజన్ల పునర్విభజన

ఇప్పుడు హైదరాబాద్ మహా నగరం చాలా పెద్ద సామ్రాజ్యంగా మారనుంది. 27 పట్టణ స్థానిక సంస్థలను జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో 2000 చ.కి.మీ విస్తీర్ణంతో ఉండనుంది. గ్రేటర్ నగరం శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కలుపుకొని బృహత్ నగరంగా మారింది. 150 వార్డులు కాస్త 300కి పెరిగాయి. దీని వెనుక శాస్త్రీయ కసరత్తు జరిగిందని అధికారులు చెబుతున్నారు.

సమాన ప్రాతినిధ్యం : ప్రతి వార్డులో జనాభా సుమారుగా ఉండేలా పునర్విభజన చేశారు. ఇప్పటివరకు కొన్ని వార్డుల్లో కార్పొరేటర్లు ఎక్కువ జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, మరికొన్ని తక్కువగా ఉండేవి. ఇప్పుడు సమాన ప్రాతినిధ్యం ఏర్పడింది.

**సేవలు మెరుగు**

ఒక కాలనీ రెండు డివిజన్లలో ఉండేది. ప్రస్తుతం సహజ సరిహద్దులు అంటే రహదారి, నాలాలు, చెరువుల ఆధారంగానే నిర్ధారించేవారు. ఫలితంగా సేవలు అనేవి మెరుగుపడతాయి.

**ప్రణాళిక సులువు**

జనాభా ఆధారిత డివిజన్ల పునర్విభజనతో మౌలిక సదుపాయాల ప్రణాళిక వాస్తవికంగా ఉంటుంది. రహదారి విస్తీర్ణం, డ్రైనేజీ సామర్థ్యం, నీటి, గృహ నిర్మాణ అవసరాలను ముందుగానే అంచనా వేయవచ్చు.

**విలీన ప్రాంతాల ఏకీకరణ**

జీహెచ్ఎంసీతో సమానంగా విలీన ప్రాంతాలు ఏకరీతి సేవలు పొందుతాయి. ఐటీ కారిడార్లు, ఎయిర్‌పోర్టు జోన్లు, ఓఆర్ఆర్ ప్రాంతాల్లో ఏకీకృత అభివృద్ధి అనేది సాధ్యం అవుతుంది.

**ఉదాహరణకు :**

కోర్ డివిజన్లలో అమీర్‌పేట, కూకట్‌పల్లిలో వాణిజ్య, నివాస, అధిక వలసలు ఉండే ప్రాంతాలు. ఇక్కడ డివిజన్ల పునర్విభజనతో జనాభా భారాన్ని విభజిస్తుంది. మొబిలిటీ ప్రణాళిక మెరుగు అవుతుంది. ఓఆర్ఆర్ ప్రభావిత ప్రాంతాలైన నిజాంపేట, మణికొండ, తెల్లాపూర్‌లో ఆకాశహర్మ్యాలు, పెరుగుతున్న పౌర అవసరాలకు అనుగుణంగా డివిజన్ల విభజన ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇక్కడ వేగవంతమైన మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యం అవుతుందని అంటున్నారు.

దమ్మాయిగూడలో ఎక్కువ వార్డులు ఉండేవి. ఇప్పుడు డివిజన్ల విభజనతో తక్కువ డివిజన్లతో పరిపాలన సౌలభ్యం ఏర్పడుతుంది.




"హైదరాబాద్‌ను మరింత సమర్థవంతమైన మహానగరంగా తీర్చిదిద్దుతుంది. అనియంత్రిత అభివృద్ధి తగ్గి, పర్యావరణ హిత, సుస్థిరాభివృద్ధికి బాటలు వేస్తుంది. అందుకు పునర్విభజన దోహదం చేస్తుంది. ఇప్పటికీ స్వీకరించిన అభ్యంతరాలను పరిష్కరించాం. ప్రజాభిప్రాయం మేరకు పలు సవరణలు చేశాం. ఒకటి రెండు రోజుల్లోనే తుది నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది." - ఆర్వీ కర్ణన్, కమిషనర్, జీహెచ్ఎంసీ

**జీహెచ్ఎంసీలో 27 పట్టణ స్థానిక సంస్థలు**

హైదరాబాద్ మహానగరం బృహత్ నగరంగా ఆవిష్కృతం అయిందన విషయం తెలిసిందే. ఈ జీహెచ్ఎంసీ విస్తరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం కేవలం వారం రోజుల వ్యవధిలోనే పూర్తి చేసింది. ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకొని ఉన్న 20 పురపాలక సంఘాలు, 7 నగరపాలక సంస్థలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో హైదరాబాద్ మహానగర సరిహద్దులు అనేవి ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాయి. ఈ విస్తరణ ప్రణాళికకు నవంబరు 25న మంత్రివర్గం ఆమోదించగా, డిసెంబరు 1న జీహెచ్ఎంసీ చట్టం చేయగా, తెలంగాణ పురపాలక చట్టాల సవరణకు గవర్నర్ ఆమోదముద్ర వేయడం వంటి పనులు వెనువెంటనే జరిగిపోయాయి. దీంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు డిసెంబరు 2 నుంచే 27 పట్టణ స్థానిక సంస్థలు జీహెచ్ఎంసీలో విలీనమైనట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**అప్పుడు అసలేం జరిగింది**

హైదరాబాద్, సికింద్రాబాద్ మున్సిపాలిటీల విలీనంతో 1955లో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్(ఎంసీహెచ్)ను ఏర్పాటు చేశారు. తర్వాత రంగారెడ్డి, మెదక్ జిల్లాల పరిధిలోని ఎల్బీనగర్, ఉప్పల్, గడ్డి అన్నారం, మల్కాజిగిరి, కాప్రా, అల్వాల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, రాజేంద్రనగర్, రామచంద్రాపురం మున్సిపాలిటీలను, పలు గ్రామాలను ఎంసీహెచ్‌లో విలీనం చేశారు. ఆ విలీనం తర్వాత 2007లో జీహెచ్ఎంసీని ఏర్పాటు చేశారు. ఇప్పుడు మళ్లీ 2025లో జీహెచ్ఎంసీలో 27 పట్టణ స్థానిక సంస్థలను విలీనం చేస్తున్నారు. దీంతో హైదరాబాద్ మహానగర విస్తీర్ణం 900 చ.కి.మీ నుంచి 2000 చ.కి.మీ.లకు పెరిగింది.

# పంజా విసురుతున్న చలి
# డేంజర్‌లో హైదరాబాద్ ఎయిర్

**హైదరాబాద్ :** తెలంగాణలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ప్రజలు గజగజా వణికిపోతున్నారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రంలోనే అత్యల్పంగా సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో ఐదు డిగ్రీల సెల్సియస్ నమోదైంది. దాదాపు 15 జిల్లాల్లో 10డిగ్రీల సెల్సియస్ లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వికారాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, అదిలాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని అనేక మండలాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. అయితే, తెలంగాణలోని మమంగళ, బుధవారాల్లో చలితీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణపై చలి పులి పంజా విసురుతోంది. రికార్డు స్థాయి అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం, రాత్రి వేళల్లో బయటకు రావాలంటే ప్రజలు వణికిపోతున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు చలి ఎక్కువగా ఉన్న సమయాల్లో బయటకు రావొద్దని, ఒకవేళ వచ్చినా చలి తీవ్రతను తట్టుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇదిలాఉంటే.. హైదరాబాద్ నగరంలో ప్రమాదకర స్థాయికి వాయు కాలుష్యం చేరింది. దేశ రాజధాని ఢిల్లీ సహా ఇతర నగరాలకు ముప్పుగా మారిన వాయు కాలుష్యం తాజాగా.. హైదరాబాద్ నగరాన్ని చుట్టుముట్టింది. భాగ్యనగర వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 255కు చేరుకుని ప్రమాదకర స్థాయికి చేరింది. ముఖ్యంగా బాలానగర్, సనత్ నగర్, జీడిమెట్ల, మల్లాపూర్ వంటి పారిశ్రామిక, రద్దీ ప్రాంతాల్లో కాలుష్యం తీవ్రంగా ఉంది. శీతాకాలపు పొగమంచుకు తోడు వాహనాల ఉద్గారాలు, చెత్త దహనం వల్ల గాలిలో సూక్ష్మ ధూళి కణాలు భారీగా పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో సైనసైటిస్, డస్ట్ అలర్జీ, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, ముఖ్యంగా ఉదయం వేళల్లో వ్యాయామాలకు దూరంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.



శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు రాత్రిపూట రాష్ట్ర వ్యాప్తంగా 4.5 నుంచి 11.12 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి తీవ్రతతో ఉదయం 8గంటల తరువాతే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వస్తున్నారు. సంగారెడ్డి జిల్లాల్లో పదేళ్ల రికార్డు స్థాయి కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలోని కోహిర్ లో రాష్ట్రంలోనే అత్యల్పంగా 4.5డిగ్రీలు నమోదైంది. గతేడాది ఇదే సమయంలో 17.8డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ లో 4.8డిగ్రీలు నమోదైంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోనూ పదేళ్లలోనే అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఖమ్మం, వనపర్తి, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట మినహా మిగిలిన జిల్లాల్లో 10డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాల్లోనూ 11.2 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్న పిల్లలు, వృద్ధులు రాత్రి, ఉదయం వేళ్లలో బయటకు రావొద్దని వైద్య నిపుణులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చినా చలి తీవ్రతను తట్టుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో కూడా ఈ ఏడాదిలోనే అత్యంత చలితీవ్రత నమోదైంది. నగరంలో సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత 10 డిగ్రీలుగా ఉన్నప్పటికీ.. జీహెచ్ఎంసీ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో ఇది ఇంకా తక్కువగా ఉంది. శేరిలింగంపల్లిలో 7.8డిగ్రీలు, మల్కాజిగిరి ప్రాంతంలో 8.3 డిగ్రీలు, రాజేంద్ర నగర్ ప్రాంతంలో 9.1 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# జనవరి చివరి తర్వాత...

**హైదరాబాద్ :** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి ముగిసింది. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో గెలవగా.. బీఆర్ఎస్ కూడా గట్టి పోటీ ఇచ్చింది. మొత్తం మూడు విడతలుగా ఎన్నికలు జరగ్గా.. 1205 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 11,497 స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. 1,25,23,137 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 85.360 శాతం పోలింగ్ నమోదైంది. కాంగ్రెస్ మద్దతుదారులు 7,010, బీఆర్ఎస్ మద్దతుదారులు 3502 మంది గెలిచారు. ఇక బీజేపీ 688 స్థానాలను దక్కించుకుంది. సర్పంచ్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు అందరూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ఓటర్ల సమగ్ర సవరణ జాబితా సిద్ధం చేయాల్సి ఉండటం వల్ల ఈ ఎన్నికల నిర్వహణ ఆలస్యమవుతోంది. వచ్చే ఏడాది జనవరి తొలి వారంలో కేంద్ర ఎన్నికల సంఘం సమగ్ర సవరణ జాబితా విడుదల చేసే అవకాశముంది. ఈ జాబితా ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. సర్పంచ్ ఎన్నికలతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ న్యాయపరమైన చిక్కుల వల్ల ఆగిపోయాయి. ఓటర్ల సవరణ జాబితా వచ్చిన తర్వాత ఈ ఎన్నికలను నిర్వహించనున్నారు. ఓటర్ల సవరణ జాబితా అందిన తర్వాత వార్డుల వారీగా ఓటర్ల విభజన చేయాల్సి ఉంటుంది. దీంతో జనవరి చివరి నాటికి ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదని తెలుస్తోంది. ఇక ఫిబ్రవరిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని తెలుస్తోంది. అలాగే మున్సిపల్ ఎన్నికలను కూడా నిర్వహించాల్సి ఉంది. అయితే మున్సిపల్ వార్డుల విభజనకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం ఇంకా ఈసీకి అందించలేదు. ఈ ప్రక్రియ పూర్తైన తర్వాత మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముంది. దీంతో ఫిబ్రవరిలో మిగిలిన స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశముందని సమాచారం. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన జోష్‌లో కాంగ్రెస్ ఉండగా.. రాబోయే ఎన్నికల్లో కూడా గట్టి పోటీ ఇవ్వాలని బీఆర్ఎస్ భావిస్తోంది.



## కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలే

-మొదటిపేజీ తరువాయి

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సోమవారం పెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

**హరీశ్‌రావు పేరు మార్చుకో..**

'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారు' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

**ఎస్ఎల్‌బీసీ ఎందుకు పూర్తి చేయలేదు..**

'పాలమూరు, డిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు. కేసీఆర్, హరీశ్‌రావు బరితెగించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ అప్పులు తీర్చడానికి మా ప్రభుత్వం ఏడాదికి రూ.16 వేల కోట్లు కడుతుంది. కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. సిగ్గులేకుండా మళ్లీ ఇప్పుడు కేసీఆర్, హరీశ్‌రావు మాట్లాడుతున్నారు. 45 టీఎంసీల లేఖ కొత్తది కాదు... బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న దానినే మేము లేఖలో రాశాం. 90 టీఎంసీలను గతంలో కేసీఆరే డివైడ్ చేసి 45టీఎంసీలుగా చేశారు. పాలమూరుకు ఇప్పటికీ పూర్తిగా పర్యావరణం అనుమతులు రాలేదు. పదేళ్ల పాటు పాలమూరు పూర్తి చేయకుండా అక్కడి ప్రజలను మోసం చేసింది కేసీఆరే. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90శాతం పనులు పూర్తి అయితే... ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఎందుకు ఇవ్వలేదు' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

## కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎలా ఆడాలో సీఎం రేవంత్‌కు తెలుసు



**హైదరాబాద్ :** బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ఎప్పుడో బీఆర్ఎస్‌ను ఫుట్‌బాల్ ఆడుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రపంచ ఆటగాడితోనే ఫుట్‌బాల్ ఆడినట్లు తెలిపారు. కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎట్లా ఆడాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసన్నారు. అధికారం పోయిందని అక్కసుతో హరీష్ రావు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీష్ రావుకు మించి తప్పుడు కూతలు, తప్పుడు మాటలు, గ్లోబల్ ప్రచారం ఎవరు చేయరని విమర్శించారు. అధికారం పోయాక ఎవరో వాళ్ళ ఇంట్లో పడి గుంజుకున్నట్టుగా ఫీలై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బీఆర్ఎస్‌కు 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని.. సరిగా పని చేయకపోతే ప్రజలు అధికారం నుంచి దింపేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ మంచిగా పని చేయనప్పుడు కాంగ్రెస్‌ను కూడా దించుతారని అన్నారు. కవితకు జవాబు చెప్పలేక కాంగ్రెస్ పార్టీ మీద పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలతో తాము పాజిటివ్ దృక్పథంతో ఉంటామని స్పష్టం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఫుట్‌బాల్ ఆడుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

## త్వరలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్

-మొదటిపేజీ తరువాయి




మందితో ఓటర్ల జాబితాను విడుదల చేశాం. అందుకు ఎలాంటి సమస్య రాలేదు. వాటిపై ఫిర్యాదు కూడా రాలేదు. అక్కడ ఎన్నికలు జరిగాక ఈవీఎంలు, వీవీప్యాట్లపై కూడా ఎలాంటి ఫిర్యాదు అందలేదు. రీపోలింగ్, రీకౌంటింగ్ అవసరం రాలేదు" అని వివరించారు. "తెలంగాణలో సగటున 930 మంది ఓటర్లకు ఒక బీఎల్‌వో ఉంటారు. ఇప్పటికే ఎస్ఐఆర్ చేసిన చోట్ల చనిపోయిన వారి పేర్లు, ఒక వ్యక్తికి రెండు ఓట్లు వంటివి కనిపించాయి. ఇలాంటివి తెలంగాణలోనూ ఉండవచ్చు. ఎస్?ఐఆర్? ద్వారా అలాంటి వాటిని సవరించాలి. దేశంలో రాజ్యాంగానికి అతి పెద్ద సైనికుడు బీఎల్?వోనే. ప్రస్తుతం దేశంలో ఎన్నికల కోసం 1.80 కోట్ల మంది సిబ్బంది పని చేస్తున్నారు. ఏడు దేశాల నుంచి 20 మంది ప్రతినిధులు వచ్చి బిహార్ ఎన్నికలను పరిశీలించారు" - జ్ఞానేశ్? కుమార్, సీఈసీ

తెలంగాణలోని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు, ఓటర్ల జాబితా, ఎన్నికల నిర్వహణ అధికారులు, సిబ్బందికి సంబంధించిన అంశాలను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్? రెడ్డి వివరించారు. కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ సీఈసీ పవన్‌కుమార్ శర్మ, అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, రాష్ట్ర ఉప ఎన్నికల అధికారి హరిసింగ్ పాల్గొన్నారు.

**ఆధార్ కార్డు కేవలం ఐడెంటిటీ కార్డు కాదు**

ఈ సమావేశంలో బీఎల్‌వోలు అడిగిన ప్రశ్నలకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సమాధానాలిచ్చారు. పట్టణ ప్రాంతాల పోలింగ్ శాతం తక్కువగా ఉండటానికి స్థానిక ఓటర్ల నిరాసక్తతే ప్రధాన కారణమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహంగా క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగిస్తూ దేశానికి దారి చూపుతున్నారని కొనియాడారు. దేశంలో ఎన్నికలు పూర్తిగా చట్టప్రకారమే జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

**బీఎల్‌వోలకు రూ.6 వేల నుంచి రూ.12 వేలు**

ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిందేనని అన్నారు. వలస ఓటర్లు ఏదైనా ఒక ప్రాంతంలో ఓటింగ్?ను కలిగి ఉండాలని చెప్పారు. బీఎల్?వోల గౌరవ వేతనం రూ.6 వేల నుంచి రూ.12 వేల వరకు పెంచామని తెలిపారు. ఆధార్? కార్డు అనేది కేవలం ఐడెంటిటీ కార్డు మాత్రమేనని, ఇది దేశ పౌరసత్వాన్ని, పుట్టిన తేదీని ధ్రువీకరించే కార్డు కాదని జ్ఞానేశ్‌కుమార్ అన్నారు. ఓటరు నమోదులో ఆధార్? కార్డు ఒక ఆప్షన్ మాత్రమేనని సీఈసీ వివరించారు.

**65 లక్షల మంది పేర్లను తొలగింపు**

ఎలక్షన్ కమిషన్ బిహార్‌లో ఇటీవల ఎస్ఐఆర్ చేపట్టి ఒక ముసాయిదా జాబితాను విడుదల చేసింది. అందులో ఏకంగా 65 లక్షల మంది పేర్లను తొలగించినట్లు తెలిపింది. దీనిపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణలూ వచ్చాయి. అయితే దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం మాత్రం తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఈసీని ఆదేశించింది.

# కార్మెల్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు





**మందమర్రి,డిసెంబర్22(సూర్యరేఖ)** పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. సోమవారం పాఠశాల ఆవరణలో పాఠశాల ఫాదర్ డాక్టర్ ఎం.జేవియర్ రెక్స్ ఎస్ జే అధ్యక్షతన అంగరంగ వైభవంగా నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకలతో పాటు,గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా సింగరేణి జిఎం ఎన్.రాధాకృష్ణ హాజరై రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ...కార్మెల్ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో సెమి క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.యేసు క్రీస్తు ప్రేమశాంతి సౌభాతృత్వం ప్రపంచానికి అందించాలని ఆయన చూపిన బాటను విద్యార్థులు ఆచరించాలని కోరారు. శ్రీనివాస రామానుజన్ గణితంలో అద్భుతమైన ఆవిష్కరణలు చేశారన్నారు.గణితం అంటేనే జీవితం అని,జీవితంలో ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పరిష్కారం లేని సమస్య లేదని ఆత్మస్థైర్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు.శ్రీనివాస రామానుజన్ అందించిన స్ఫూర్తితో విద్యార్థులు గణిత శాస్త్రాన్ని అధ్యయనం చేయడంతో పాటు నిత్యజీవితంలో భాగం చేసుకొని జీవితంలో విద్యార్థులు పైకి రావాలని కోరారు.పట్టణ పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో పాఠశాలతో ప్రారంభించి జూనియర్ కళాశాలతో పాటు నూతనంగా డిగ్రీ కళాశాల ప్రారంభించడం పట్ల కార్మెల్ విద్యాసంస్థలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని అధ్యాపకులను కోరారు.అనంతరం కార్మెల్ విద్యాసంస్థల డైరెక్టర్ ఫాదర్ డాక్టర్ ఎం. జేవియర్ రెక్స్ ఎస్ జే మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను కార్మెల్ అకాడమీలో జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఈ ప్రపంచంలో ఉన్నటువంటి అందరు శాంతి సమాధానము,ప్రేమ,ఐక్యతో ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.దేవుడు మానవునిగా దిగి రావడం,దేవుని యొక్క ప్రేమను యేసయ్య రూపంలో పంచుకోవడమని క్రిస్మస్ పండుగ విశిష్టతను తెలిపారు.కార్మెల్ పాఠశాల 1963లో స్థాపించి ఇప్పటివరకు ప్రేమాలయముగా పదిమందికి ప్రేమను పంచుతూ మంచి విద్యను అందిస్తూ ఎంతోమంది కార్మెన్ హై స్కూల్ జూనియర్ కాలేజీలో చదివి మంచి స్థానంలో విలువల కోసం విలువలను పంచి పెడుతూ పని చేస్తున్నారని, వారందరికీ ఆదిలాబాద్ డైసిస్ సొసైటీ మోస్ట్ రెవెరల్ బిషప్ జోషప్ తచ్చాపరంబాత్ తరపున,కార్మెల్ పాఠశాలలో ఎన్నో సంవత్సరాలు పనిచేసినటువంటి ఫాదర్ థామస్ నెలియాని తరఫున మా అందరి తరపున అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా క్రిస్మస్ విశిష్టత తెలిపేలా ఏసుక్రీస్తు జననాన్ని ప్రదర్శించే నృత్యాలు,స్కిట్లు, క్యారల్స్ సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.శాంటా క్లాజ్ రాకతో పిల్లల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.ఈ కార్యక్రమంలో ఫాదర్ ఫయాస్, ఫాదర్ సాఫిన్,ఫాదర్ జిజో,పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా కాక వెంకటస్వామి11వ వర్ధంతి వేడుకలు





**మందమర్రి,డిసెంబర్22(సూర్యరేఖ)** దివంగత మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి 11వ వర్ధంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని మనోవికాస్ స్కూల్ విద్యార్థుల సమక్షంలో సోమవారం వర్ధంతి వేడుకలు నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్,దళితరత్న తుంగపిండి రాజేష్ కుమార్ లు కాక చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాక వెంకట స్వామి పేద ప్రజల మనిషి అని,పేద ప్రజల కోసం అనేక పోరాటాలు చేసి హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతవాసులకు దాదాపు 75 వేల గుడిసెలు నిర్మించిన ఘనత కాక వెంకట స్వామికే దక్కుతుందన్నారు.సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకు పోయిన పరిస్థితుల్లో కాక వెంకటస్వామి దాదాపు 450 కోట్లు అప్పు ఇప్పించి సింగరేణి సంస్థను కాపాడిన గొప్ప నాయకుడు కాకా వెంకటస్వామి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఆకారం రమేష్,సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి సుకూర్, మంకు రమేష్,ఎర్ర రాజు,మంద తిరుమల్ రెడ్డి,ఎండి ఇసాక్ యువజన కాంగ్రెస్ నాయకులు మహంత్ అర్జున్ మాయ తిరుపతి నీరటి వెంకటేష్,వడ్లూరి సునీల్ కుమార్,సట్ల సంతోష్ గౌడ్,ముడారపు శేఖర్, దుర్గం ప్రభాకర్ రాకం సంతోష్ తుంగ పిండి విజయ్, సోతుకు రాజయ్య,శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# కవితా కళానిధి బలిజేపల్లి

కాలం ఎదైనా, ప్రజల వినోదం కోసం అత్యధికంగా ఆదరింపబడిన కళ నాటకం. 20 వ దశ కారంభంలో ఒకరు నాటకీకరించిన కథనే స్వీకరించి పలువురు అనువదించ డం, అదే కథనే నాటకాలుగా రాయడం జరిగింది. నాటకాలలో పద్యాలకు, పాటలకు ప్రాధాన్యత అధికంగా ఇచ్చిన కాలమది. ఈ విధంగా పలు పలువురు రచయితలు అత్యధికంగా రాసి ప్రదర్శనలకు అవకాశం కల్పించిన నాటకం సత్య హరిశ్చంద్ర. అందునా బలిజేపల్లి లక్ష్మీకాంత కవి హరిశ్చంద్ర నాటకం మిగుల ప్రజాదరణ పొందింది.ఎందరో నాటక రచయితలకు సినిమా నిర్మాత దర్శకులకు స్ఫూర్తిని కలిగించిన లక్ష్మీకాంత కవి గురించి తెలియ పరిచే చిరు ప్రయత్నం ఇది. బలిజేపల్లి లక్ష్మీకాంతం లేదా లక్ష్మీకాంత కవి (డిసెంబరు 23, 1881 – జూన్ 30, 1953) స్వాతంత్ర్య సమరయోధులు, అవధాని, నాటక రచయిత, రంగస్థల, సినిమా నటులు.“తిరమై సంపదలెల్ల వెంట నొకరీతిన్”...‘మాయామేయ జగంబె నిత్యమని, సంభావించి’... ‘చతురంభోధి పరీత భూధరణీ రక్షాదక్ష’ ... సాగిరావు ఏరికిన్ ఏసరికి యేపాటు విధించెనో... “దళమౌ పయ్యేదలో నడం గియు...లాంటి హరిశ్చంద్ర నాటకంలోని పద్యాల మాధుర్యాన్ని ఒకసారైనా ఆస్వాదించని తెలుగు నాటక అభిమానులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ఇవి అన్నీ బలిజేపల్లి లక్ష్మీకాంత కవి విరచిత ‘సత్య హరిశ్చంద్రీయము’ నాటకం లోనివే. భారతీయ భాషల్లో ‘హరిశ్చంద్ర’ నాటకానికి ఒక ప్రత్యేక స్థానముంది. మూకీ యుగంలో నాలుగు సార్లు, టాకీ యుగంలో ఇరవై సార్లు వెండి తెర కెక్కిన ఒకే ఒక కథ ఇది. 1913లో చలనచిత్ర పితామహుడు దాదా సాహెబ్ ఫాల్కే ‘రాజా హరిశ్చంద్ర’ సినిమాను పూర్తిస్థాయి మూకీ చిత్రంగా మరాఠీలో నిర్మిం చిన తరవాత అదే కథను ‘సత్య వాది రాజా హరిశ్చంద్ర’ పేరుతో మరాఠీలోనే 1917లో లఘు చిత్రంగా నిర్మించారు. ఇదే మూల కథను ‘సత్యవాది రాజా హరిశ్చంద్ర’ పేరుతోనే రుస్తుంజీ ధోతీవాలా కూడా బెంగాలీ భాషలో నిర్మించాడు. తెలుగులో 1935లో ఒకసారి 1956లో మరొక సారి 1965లో చివరి సారి హరిశ్చంద్ర సినిమా వచ్చింది. ఇన్నిసార్లు ఇదే కథను సినిమాగా మలచడానికి కారణం... ఆ నాటికే ముందే ఆ నాటకం ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేయడమే. ఆ నాటక కర్త కవితా కళానిధి బలిజేపల్లి కావడం తెలుగు వాళ్లకు గర్వకారణం. ఆ నాటకంలోని పద్యాలు, సంభాష ణలు నాడు వెలుగు వారి నోళ్లలో నిరంతరం నానుతునే ఉండేవి.1935లో తెలుగు తొలిటాకీ చిత్రం ‘భక్త ప్రహ్లాద’ నిర్మించిన స్టార్ ఫిలిం కార్పొరేషన్ సంస్థ ‘హరిశ్చంద్ర’ సినిమాను తెలుగులో నిర్మించి నప్పుడు బలిజేపల్లి నాటకాన్ని స్ఫూర్తిగా తీసుకోవడం గమనార్హం. ఆ చిత్రానికి మాటలు, పాటలు, పద్యాలు బలిజేపల్లి కవే సమకూర్చడం విశేషం.1936లో అదే ఈస్ట్ ఇండియా కంపెనీ వారు సి. పుల్లయ్య దర్శకత్వంలో ‘సతీ అనసూయ’, ‘ధృవ విజయము’ జంట సినిమా లను నిర్మించారు. ఈ చిత్రాల నిర్మాణం కలకత్తాలోనే జరిగింది. ఈ చిత్రాలకు కథ, మాటలు, పాటలు, పద్యాలు రాసేందుకు బలిజేపల్లిని చిత్తజల్లు పుల్లయ్య కలకత్తాకు ఆహ్వానించారు. తెలుగులో వచ్చిన తొలిబాలల చిత్రం ధృవ విజయం కావడం విశేషం.1938లో జయా ఫిలిమ్స్ సంస్థ చిత్రపు నరసింహారావు దర్శకత్వంలో తొలి చిత్రంగా ‘కృష్ణ జరాసంధ’ సినిమాను నిర్మించింది. వేలూరి శివరామశాస్త్రి రచించిన కథకు బలిజేపల్లి పాటలు, పద్యా లు సమకూర్చారు. 1939లో జగదీశ్ ఫిలిమ్స్, అధినేత వై.వి.రావు (యరగుడిపాటి వరద రావు) దర్శకత్వంలో ‘మళ్ళీ పెళ్లి’ అనే సాంఘిక చిత్రాన్ని నిర్మించారు. ఆ చిత్రానికి మాటలు, పాటలు బలిజేపల్లి రాశారు. 1921-23 ప్రాంతాల్లో కాళ్ళకూరి నారాయణ రావు వరకట్న పిశాచిని నిరసిస్తూ ‘వరవిక్రయం’ అనే నాటకాన్ని రచించారు.

## సంపాదకీయం

### సంస్కరణల ముసుగులో

# పెత్తనం

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడమే కాక, మందబలంతో ఏకచ్ఛత్రాధిపత్యం వహించింది. విపక్షాలు లేవదీసిన అభ్యంతరాలకు సరైన సమాధానాలు చెప్పడం లేదు సరికదా, చర్చకు కూడా అవకాశం లేకుండా బుల్‌డోజర్ సంస్కృతి అవలంబించింది. ఉన్నత విద్యారంగాన్ని తన గుప్పెటలో పెట్టుకోవడానికి శ్రీకారం చుట్టింది. ఆత్మనిర్భర్ భారత్ నినాదంతో ఇతర దేశాలపై ఆధారపడే దుస్థితినుంచి బయటపడాలంటూ పదేపదే ప్రబోధించే మోడీ ప్రభుత్వం బీమా, అణువిద్యుత్ రంగాల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు స్వాగతం పలకడం, ముఖ్యమైన వ్యవస్థలను విదేశాలకు తాకట్టుపెట్టడం ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేకత. ఇది కాక యుపిఎ ప్రభుత్వ చిహ్నాలను, మహాత్మాగాంధీ పేరును పూర్తిగా చెరిపేసేందుకు చరిత్రాత్మక జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసింది. ఈ పథకాన్ని తన అధీనం లోకే తెచ్చుకుని తన పెత్తనంతోనే పనులు సాగేలా మార్చుకుంది.ఈ పథకంలో 100 రోజుల పనిదినాలను 125 రోజులకు పెంచి ఉద్ధరిస్తున్నట్టు నమ్మిస్తున్నా దాని అసలు స్వరూపం వేరేగా ఉంటోంది. ఏ రాష్ట్రంలో, ఎక్కడ, ఏ పనులు చేపట్టాలో కేంద్రమే నిర్ణయిస్తుంది. ఏ రాష్ట్రానికి ఎంత బడ్జెట్ కేటాయిస్తుందో ఆ మేరకే పనులు చేపట్టాలి. అదీ కూడా అవసరం బట్టే పని కల్పన ఉంటుంది. అంటే రాష్ట్రాలకు ఇందులో ఎలాంటి స్వేచ్ఛ లేనట్టే. ఇక నిధుల వ్యయంలో ఇంతవరకు శ్రామికుల వేతనాలు పూర్తిగా, సామగ్రి వ్యయంలో 75% నైపుణ్యం, పాక్షిక నైపుణ్య కార్మికుల వేతనాల్లో 75 శాతం కేంద్రమే చెల్లించేది. కానీ ఇకనుంచి మొత్తం వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వమే 40 శాతం వరకు భరించక తప్పదు. 90ః 10 గా ఉన్న వ్యయం ఇకనుంచి 60ః40 గా ఉంటుంది. ఇంత భారీ వ్యయాన్ని రాష్ట్రాలు ఎంతవరకు భరించగలవో ఆలోచించాలి. ఈ వివాదాస్పద నిర్ణయంపై కాంగ్రెస్‌తో సహా విపక్షాలన్నీ భగ్గుమంటున్నాయి. జాతీయ స్థాయిలో వ్యతిరేక ఉద్యమానికి సన్నద్ధమవుతున్నాయి. కేంద్రం మితిమీరిన పెత్తనానికి మరో తార్కాణం ఉన్నత విద్యారంగం. ఉన్నత విద్య క్రమబద్ధీకరణ చట్టాన్ని పూర్తిగా ఏకీకృతం చేస్తూ వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ (వి బిఎస్ఎ) బిల్లును తీసుకొచ్చింది. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి), ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ), నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్స్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిటిఇ) పర్యవేక్షణ అధికారాలన్నీ ఒకే రెగ్యులేటర్ కిందకు తెస్తూ హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఏర్పాటు చేస్తోంది. అన్ని కేంద్ర యూనివర్శిటీలు, వాటి కిందగల కాలేజీలు, విద్యామంత్రిత్వశాఖ పరిపాలన కింద గల జాతీయ ప్రాముఖ్యత గల సంస్థలన్నీ ఈ కమిషన్ కిందకే వస్తాయి. ప్రస్తుతం యుజిసి కింద లేని ఐఐటిలు, ఐఐఎంలు, ఎన్ఐటిలు, ఐఐఎస్‌సిలు, ఐఐఎస్ఇఆర్‌లు, ట్రిపుల్ ఐటిలు కూడా ఈ కమిషన్ కిందకే వస్తాయి. ఈ విబిఎస్ఎ కమిషన్‌లో తనకు అనుకూలమైన తొమ్మిది మందిని కేంద్రమే నియమిస్తుంది. ఈ బిల్లుపై రాష్ట్రాలకు ఎలాంటి హక్కులు ఉండవు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాలు కూడా కేంద్ర అధిష్టానం ఆదేశాలకే లోబడాల్సి వస్తుంది. ఇక బీమా రంగంలో విదేశీ సంస్థలు పూర్తిస్థాయిలో ప్రవేశించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీమా రంగంలో ప్రస్తుతం 74% వరకు ఉన్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 100 శాతం పెంచడానికి వీలుగా బిల్లును రూపొందించింది. జిడిపిలో 3 శాతం వాటాకు పరిమితమైన బీమారంగం ఇక నుంచి విదేశాల్లో మాదిరిగా ఆరున్నర శాతానికి చేరుతుందని ప్రభుత్వం నమ్మబలుకుతోంది. నూరు శాతం ఎఫ్‌డిఐలతో విదేశీ కంపెనీలు తక్కువ మూలధనంతో ఇకపై ఇక్కడ వ్యాపారాలు పెట్టుకోవచ్చు. ఇప్పటివరకు 65 శాతం వాటాతో అత్యంత బలంగా ఉన్న ప్రభుత్వ రంగ ఎల్ఐసికి ఇప్పుడు అగ్నిపరీక్షే ఎదురవుతుంది. బీమా రంగంలో వంద శాతం ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులకు తలుపులు తెరిచిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు అణుశక్తి బిల్లు రూపంలో మరో వివాదాస్పద నిర్ణయం తీసుకుంది. అణుశక్తిని స్థిరంగా వినియోగించుకుంటూ అభివృద్ధి పథం వైపు దేశాన్ని తీసుకెళ్లడమే లక్ష్యంగా ‘శాంతి బిల్లు’ ను ప్రవేశపెట్టినట్టు మోడీ ప్రభుత్వం ప్రకటిస్తోంది. అణు విద్యుత్ సంస్థాపిత సామర్థం ప్రస్తుత 8.8 గిగావాట్లు నుంచి 2047 నాటికి 100 గిగావాట్లకు పైగా పెంపు చేయడమే లక్ష్యంగా 2008లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం అమెరికాతో సివిల్ అణుశక్తి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అయితే రియాక్టర్లలో ఏదైన ప్రమాదం సంభవిస్తే మానవ ప్రాణ, పర్యావరణ నష్టానికి ఆ రియాక్టర్ల సరఫరాదారు పరిహారం చెల్లించాలని సివిల్ లయబిలిటీ బిల్లు తీసుకు రాగా, అమెరికా కంపెనీలు వ్యతిరేకించడంతో బిల్లు అమలు కాలేదు. ఈ పరిహారం విషయంలో సడలింపు కల్పించి దాన్ని మోడీ ప్రభుత్వం అమలులోకి తీసుకు వస్తోంది. 1962 అణుశక్తి చట్టం, 2010 పౌర అణు నష్టపరిహార చట్టాన్ని రద్దు చేయాలనే బిల్లు లోని నిబంధనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రమాదాలు సంభవించినప్పుడు రియాక్టర్ల సరఫరాదారుల నష్టపరిహార చెల్లింపు బాధ్యత కేవలం 300 మిలియన్ డాలర్లకే పరిమితం చేయడం ప్రజలభద్రతను నిర్లక్షం చేయడమే. జపాన్‌లో ఫుకుషిమా, రష్యాలో చెర్నోబిల్ అణుప్రమాదాలు నేర్పిన గుణపాఠాలు ఇప్పుడు విస్మరించడం ఎవరికీ క్షేమం కాదు. నియంత్రణలన్నీ ప్రభుత్వం చేతిలోనే ఉంటాయని చెబుతున్నప్పటికీ బహుళజాతి కంపెనీలు ఎంత శక్తిమంతమైనవో భోపాల్ యూనియన్ కార్బైడ్ గ్యాస్ లీక్ ప్రమాదం సంఘటనే ప్రత్యక్ష సాక్షం. ఈ బిల్లు ద్వారా అమెరికా, ఫ్రాన్స్ వంటి విదేశీ కంపెనీలకే తప్ప భారత కంపెనీలకు ప్రయోజనం శూన్యం అన్న విమర్శలు వస్తున్నాయి.

# సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు





నారాయణపేటజిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్22 (సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా కోస్గి పట్టణ కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి 24వ తేదీన బుధవా రం రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్,డీఎస్పి నల్లపు లింగయ్య,కోస్గి సీఐ సైదులు,ఎస్సై లు,రెవెన్యూ అధికారులతో కలిసి కొడంగల్ రూట్ లోని లక్ష్మీనరసింహ గార్డెన్స్ వద్ద భద్రత ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సీఎం కాన్వాయ్ రూట్,వీఐపీ పార్కింగ్ ప్రజప్రతినిధుల కోసం ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ బారికేడింగ్,ఎలిపాడు (హెలీప్యాడ్)స్థలం, ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమ వేదిక తదితర ప్రాంతాలను ఎస్పీ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు భద్రత పరమైన సూచనలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా,శాంతియుత వాతావరణంలో కార్యక్రమం నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందో బస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కాన్వాయ్ రూట్ లో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు, వీఐపీ పబ్లిక్ పార్కింగ్ ప్రాంతాల్లో క్రమబద్ధమైన నిర్వహణ చేపడుతున్నట్లు వెల్లడించారు.అలాగే ప్రజాప్రతిని ధుల సన్మానకార్యక్రమం జరిగే ప్రాంతంలో అదనపు పోలీసు బలగాలను మోహరించి బారికేడింగ్ ద్వారా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు పోలీసు అధికారులకు సహకరించి నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలిపి,భద్రతా నిబంధనలను పాటించాలని ఎస్పీ కోరారు.జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండి సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు.ఎస్పీతో పాటు డీఎస్పీ నల్లపు లింగయ్య సీఐ సైదులు,ఎస్సైలు నరేష్ బాలరాజు,విజయ్ కుమార్,తాహసిల్దార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న ఇమంపురా మున్సిపల్ కమ్యూనిటీ హాల్ కూల్చి,నూతనంగా నిర్మించాలని వినతి



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్22 (సూర్యరేఖ)** జియాగూడ ఇమంపురా నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ పాలక బృందంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఖైరతబాద్ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజవాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కి మర్యాదపూర్వకంగా కలసి జియాగూడ డివిజన్ లోని ఇమంపురాలో పూర్తిగా శితిలావస్థలో ఉన్న జి.ఎచ్.ఎం.సి కమ్యూనిటీ హాల్ ప్లేస్ లో నూతన కమ్యూనిటీ హాల్ ను నిర్మించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జెరిగింది.ఈ సందర్బంగా జియాగూడ ఇమంపురా నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ మాట్లా డుతూ...ఇమంపురాలోని మున్సిపల్ కమ్యూనిటీ హాల్ శితిలావస్థలో చేరాయని, 1970లో అప్పటి ఎమ్మెల్యే నాగం కృష్ణమూర్తి చేతుల ముదుగా ప్రారంభించిన కమ్యూనిటీ హాల్ ఎన్నో ప్రజా, ప్రభ్యుత్వ సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడ్డా యని,డిస్ట్రిక్ట్ కలెక్టర్ ద్వారా అక్షర జ్యోతి,కుట్టు శిక్షణ కేంద్రాలు కూడా ఎర్పాటు జెర్గేవని,ప్రతి జనరల్ ఎలక్షన్,కార్పొరేటర్ ఎలక్షన్ బూత్ ల రూపంగా కూడా ప్రభ్యుత్వాలు ఉపయోగించవని ప్రతి రెండు సంవత్సరాలకు రంగులు వేయడం జరిగినయని కానీ కొన్ని సంవత్సరాల నుండి మున్సిపల్ కమ్యూనిటీ హాల్ ను పట్టించుకోకపోవడం వలన శిథిలావస్థకు చేరిందని తెలిపారు. వర్షం వస్తే నీళ్లు రూపు నుండి పడుతున్నావని,మెట్లపై చేత్త పేరుకుపోయి కూలిపోయే ప్రమాదం ఉన్నదని కావున త్వరలో ఈ హాల్ ను కూల్చివేసి నూతనంగా హాల్ ను నిర్మించాలని జోనల్ కమిషనర్ కు,స్థానిక జియాగూడ కార్పొరేటర్ బోహాని దర్శన్ ని కోరడం జరిగిందని తెలిపారు.ఈ సందర్బంగా జియాగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్ తన బడ్జెట్ తో కమ్యూనిటీ హాల్ నిర్మించుటకు త్వరలో చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు డి.సంతోష్ కుమార్ అర్.బాలకిషన్,ఉపాధ్యక్షులు జి.వినయ్ కుమార్ ప్ర.కార్యదర్శి వై.జస్వంత్ కుమార్,కోశాధికారి ఎం.మహేష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.15 లక్షలు జరిమానా



**బెల్లంపల్లి,డిసెంబర్ 22(సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి పట్టణంలో చెక్ బౌన్స్ కేసులో నేరం రుజువైన ఒకరికి కోర్టు శిక్ష విధించింది. బెల్లంపల్లి,వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ప్రకారం... 2021సంవత్సరంలో బెల్లంపల్లి కాల్టెక్స్ ఏరియాకు చెందిన బంక కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.బెల్లంపల్లి బూడిదగడ్డ బస్తీకి చెందిన దాసరి విజ్ఞాన్ ఫిర్యాదిదారుడికి ఇచ్చిన పన్నెండు లక్షల రూపాయల చెక్ బౌన్స్ కావడంతో బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసు దాఖలైంది.విచారణ అనంతరం నేరం రుజువైనట్లు కోర్టు నిర్ధారించి,దాసరి విజ్ఞాన్ కు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు పదిహేను లక్షల రూపాయల జరిమానా విధించింది.

## కాంగ్రెస్ నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి





ఓయూ పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**ఉప్పల్,డిసెంబర్22(సూర్యరేఖ)**క్రిస్మస్ ఫెస్టివల్,నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపే ఫ్లెక్సీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలతో హబ్సిగూడ క్రాస్ రోడ్ నుంచి ఉప్పల్ క్రాస్ రోడ్ వైపు ఉన్న మెయిన్ రోడ్ లో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటుచేసిన రింగ్ ఫ్లెక్సీలను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి చించి వేశారు.ఈ విషయమై ఉస్మానియా యూనివర్సిటీ పోలిస్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడుకి లిఖితపూర్వకంగా సోమవారం హబ్సిగూడ కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులుతో కలిసి ఫిర్యాదు చేశారు.జి.విజయ్ కుమార్ హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.విజయ్ కుమార్,మేడ్చల్ మల్కాజ్గిరి ఎస్టీ సెల్ చైర్మన్ తేజావత్ గణేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,కిషన్ నాయక్,గడ్డం రవికుమార్ రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు,ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళి గౌడ్,కొండల్ రెడ్డి తదితరులు సిఐని కలిసి జరిగిన విషయాన్ని తెలియజేసి వినతి పత్రం అందజేసి తెలియజేశారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కి నిందితులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది.దీనికి సాను కూలంగా స్పందించిన ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ఈ చర్యలకు పాల్పడిన వారిని పట్టుకొని తగున విధంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు

## కార్వాన్ పరిసర ప్రధాన రహదారులకు ఇరువైపుల వ్యాపారులు ఆక్రమణలు తొలగించాల్సిందే..

**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్22(సూర్యరేఖ)** కార్వాన్ కు వచ్చే ప్రధాన రహదారులకు ఇరువైపులగల వ్యాపారుల ఆక్రమణలు తొలగించాల్సిందనని అధికారులు స్పష్టం చేశారు.కార్వాన్ నుండి నయాపూల్ వెళ్లే ప్రధాన రహదారి,ఇటు కార్వాన్ నుండి లంగర్ హౌస్ గోల్కొండ వెళ్లే రహదారి తాళ్లగడ్డ,అసిఫ్ నగర్,మల్లేపల్లి,నాంపల్లి వెళ్లే ప్రధాన రహదారి తాళ్లగడ్డ శివభాగ్,గాయత్రీనగర్,నానాల్ నగర్, మెహిదిపట్నం వెళ్లే ప్రధాన రహదారి,టప్పాచబుత్ర నుండి నాంపల్లి వైపు ఉండే అసిఫ్ నగర్,మల్లేపల్లి,నాంపల్లి వరకు,కేసరి హనుమాన్ మందిరం నుండి సబ్జి మండి,జియాగూడ,గోపి హోటల్,పురానాపూల్,జుమ్మెరాత్ బజార్,ముసిము జంగ్ ఫుల్,నయాపూల్ వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా 20నుండి50 ఫీట్ల వరకు వ్యాపారులు ఆక్రమణలు తొలగించాలని అధికారులు సూచించారు.గతంలో పురానాపూల్ విస్తరణ సమయంలో రహదారి ఇరువైపులగల వ్యాపారులకు నష్టపరిహారం అందించడం జరిగింది.ఆయన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.సూచించిన ప్రధాన రహదారుల్లో రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతోందని ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వ్యాపారులకు తెలియజేశారు.ట్రాఫిక్,పోలీస్,ఆర్ అండ్ బి,మున్సిపల్ శాఖలతో పాటు అధికారులు రహదారరులపై ఉన్న ఆక్రమణలను పరిశీలించారు.వెంటనే వ్యాపారులు 50 ఫీట్లలోపు వేసుకున్న రేకులను షెడ్లను తొలగించాలని పేర్కొన్నారు.

## తెలంగాణ సీనియర్ సిటిజన్స్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన పరమేశ్వర్



**రెడ్డిఉప్పల్,డిసెంబర్22(సూర్యరేఖ)**ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు.తెలంగాణ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కణ అదివారం రాత్రి జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పరమేశ్వర్రెడ్డి ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ తో అనేక అంశాలపై మాట్లాడారు.సీనియర్ సిటిజన్స్ కు చేపట్టాల్సిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల విషయాన్ని పరమేశ్వర్రెడ్డి దృష్టికి తెచ్చారు.వారికి అన్ని రకాల సమస్యలను సకాలంలోనే పరిష్కారం చేయనున్నట్టుగా పరమేశ్వర్రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వెంకటయ్యగౌడ్,షేర్ నరసింహరెడ్డి,నారాయణగౌడ్, పాపిరెడ్డి,మోరే అంజిరెడ్డి,మందుముల అంజిరెడ్డి,వీరేశంగుప్తా,లింగారెడ్డి, సిహెచ్.పురుషోత్తంరెడ్డి వెంకటేశం పి.జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సమాజం కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబరు22(సూర్యరేఖ)**క్రైస్తవ సమాజం సంక్షేమం,భద్రత కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, ఆయనకు క్రైస్తవ సమాజం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ (టీయుసీపీఏ)ప్రధాన కార్యదర్శి గోనె సోలోమోన్ రాజు ఓప్రకటనలో తెలిపారు.ఇటీవల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని తమ సంఘం ఆధ్వర్యంలో కలసి పలు వినతులు అందజేయడం జరిగిందన్నారు. ఖవాటిలో ప్రధానమైన క్రైస్తవులకు రక్షణ గురించి త్వరలో చట్టసభలలో చట్టాన్ని తీసుకువస్తామని ప్రభుత్వ క్రిస్మస్ వేడుకల సందర్భంగా చెప్పడం సంతోషకరం అన్నారు. నియోజకవర్గాల వారిగా క్రైస్తవులు ఎవరైన మరణించినప్పుడు సమాధి చేయడానికి కావాల్సిన సమాధుల తోట స్థలాలను కూడా ముఖ్యమంత్రి ఇవ్వడానికి అంగీకరించడం మంచి పరిణామం అన్నారు.నియోజకవర్గ స్థాయిలో ఎక్కడ సమాధుల తోటకు స్థలాలు ఇచ్చిన బాగుంటుందన్నారు.క్రైస్తవ సమాజానికి అండగా ముఖ్యమంత్రి ప్రతి సందర్భంలో నిలిచారన్నారు.క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో పాటు మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు వేల క్రైస్తవ చర్చిలకు రూ.30 వేల చొప్పున అలంకరణల కోసం ఇస్తుండటం కూడా శుభ పరిణామం అన్నారు.క్రైస్తవ ప్రార్ధన మందిరాలు క్రైస్తవులు సేవకులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు.

# రాష్ట్రస్థాయి స్కిల్ కాంపిటేషన్ లో ప్రతిభ చాటిన ఉద్యాన కళాశాల విద్యార్థులు

**అభినందించిన వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి**



**రాజేంద్రనగర్,డిసెంబరు22(సూర్యరేఖ)**తెలంగాణ స్టేట్ స్కిల్ కార్పొరేషన్రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఇండియా స్కిల్ కాంపిటీషన్ 2025-26లో ఉద్యాన కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్న సాత్విక, షహనాజ్ ల్యాండ్ స్కేపింగ్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిని గెలుపొంది మెమొంటో ప్రశంసా పత్రంతో పాటు రూ.10వేల నగదు బహుమతిని కూడా గెలుపొందారు.అదేవిధంగా పూల అలంకరణ విభాగంలో శాన్వి ద్వితీయ బహుమతిని గెలుపొంది మెమెంటో ప్రశంసా పత్రంతో పాటు రూ.5వేలు నగదు బహుమతిని గెలుపొందింది. కార్యక్రమంలో కార్మిక ఉపాధి శిక్షణ ఫ్యాక్టరీలశాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొని విజేతలకు బహుమతుల ను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా శ్రీ కొండా లక్ష్మణ్ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ దండా రాజిరెడ్డి రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకొనుటకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని,విద్యార్థులు చదువుతో పాటు ఎప్పటికప్పుడు కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు ఉద్యాన రంగంలో అవసరమైన నైపుణ్యాభివృద్ధిని ఎప్పటికప్పుడు అందిస్తూ వారి ఉన్నతికి ఎల్లవేళలా తోడ్పడుతుందని తెలిపారు. డీన్ ఆఫ్ హార్టికల్చర్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జే.చీనా రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొంది న విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలో విజయం సాధించిన విద్యార్థులను ప్రశంసించిన కళాశాల అసోసియే ట్ డీన్ డాక్టర్ పి.ప్రశాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో భాగంగా క్షేత్రస్థాయిలో అవసరమయ్యే ప్రయోగాలను బోధిస్తున్నామని దాని ద్వారా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విద్యార్థులు సదరన్ స్థాయి పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించారని త్వరలో జరగబోయే ఆ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## నాచారంలో శ్రీనివాస టెక్స్టైల్స్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,డిసెంబర్22(సూర్యరేఖ)**నాచారం మెయిన్ రోడ్ వద్ద శ్రీనివాస శర్మ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస టెక్స్టైల్స్ ని ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై సోమవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భగా నిర్వహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.నాచారంలోని పేద వికలాంగులకు వృద్ధులకు పుట్టినరోజు వేడుకలకు ఉచితంగా బట్టలు అందజేయనున్నట్లు శ్రీనివాస శర్మ తెలియజేశారు.సోమవారం ఒక జంటకు బట్టలు ఎమ్మెల్యే ద్వారా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్పోర్ట్కు బాంబు బెదిరింపు



**శంషాబాద్,డిసెంబర్22(సూర్యరేఖ)**శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరోసారి బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది.నెదర్లాండ్స్ నుండి హైదరాబాద్ వస్తున్న విమానంలో బాంబు పెట్టినట్లు ఆ ఈమెయిల్లో పేర్కొన్నారు.విమానం ఆర్జీఐఏలో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత,సిబ్బంది సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బంది సహాయంతో ప్రయాణికులను సురక్షిత ప్రాంతానికి తరలించారు.ఆ తర్వాత బాంబు నిర్వీర్య బృందంతో తనిఖీలు నిర్వహించారు.గత కొన్ని వారాలుగా ఆర్జిఐఏకు వరుసగా బాంబు బెదిరింపు ఈమెయిళ్లు వస్తుండటంతో సిబ్బంది,భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు.

## కొల్చారం మండల వ్యాప్తంగా సర్పంచుల ప్రమాణ స్వీకారం..



**కొల్చారం,డిసెంబర్22(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారంమండల వ్యాప్తంగా సోమవారం మండలంలోని 21గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నిక అయినటువంటి సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గ్రామాల అధికారుల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన అభ్యర్థులు మాట్లాడుతూ...భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం విధేయత చూపిస్తానని,ప్రమాణం చేసి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అంజయ్య నూతన సర్పంచ్ దేవనగర్ శేఖర్,కారోబార్ వడ్ల ప్రభాకర్,ఉపసర్పంచ్ కోరంపల్లి రాణి గోపి,వార్డు మెంబర్ల వనమాల రాణి శ్రీధర్,కృష్ణ,అంజనీపుత్ర,షేకులు,చింతల లక్ష్మీకృష్ణ, ఎర్రోళ్ల సంపూర్ణ,శీను,గడ్డం హేమలత యాదగిరి, భాగేష్,నేరెళ్ల సత్యనారాయణ,చింతల బాలమణి, ప్రవీణ్,యాదాద్రి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ముత్యం అనిల్ వనమాల అనిల్,డాక్టర్ బాలరాజు మహేశ్వర్ రెడ్డి,చౌరిగారి నర్సింహులు సంతోష్,దేవన్నగారి ప్రశాంత్, ఆంజనేయులు,ఆశన్నగారి శ్రీశైలం కమ్మరి దుర్గపతి, స్వామి,తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలు





**రాజేంద్రనగర్,డిసెంబరు22(సూర్యరేఖ)**కేంద్ర మాజీమంత్రి వెంకటస్వామి వర్ధంతిని సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించారు. ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ...గడ్డంవెంకటస్వామి చేసిన సేవల్ని స్మరించుకున్నారు.సుదీర్ఘకాలం పాటు కేంద్ర మంత్రిగా,పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత,బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారి కంగా జయంతి వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోం దని అన్నారు.రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సిహెచ్ విద్యాసాగర్,విశ్వవిద్యాలయ అధికారులు బోధన, బోధనేతర సిబ్బంది కూడా జి వెంకట స్వామికి ఘనంగా నివాళులు అర్పించారు.

## న్యూబేథిల్ గోస్పెల్ మినిస్ట్రీస్ చర్చిలో ఘనంగా మేరీ క్రిస్మస్ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన ఆకారపు అరుణ్ పటేల్**



**ఉప్పల్,డిసెంబర్22(సూర్యరేఖ)**వెంకట్ రెడ్డినగర్ కాలనీలోని న్యూబేథల్ గోస్పెల్ మినిస్ట్రీస్ చర్చిలో సెమిక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మనషే ఆధ్వర్యంలో ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హాజరయ్యారు.ఆకారపు అరుణ్ పటేల్ కేక్ కట్ చేసి మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. క్రైస్తవ సోదరులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తూ అవసరమైన కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున ఇలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ధనవంతుడు పూర్తి సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా నిర్వాహకులు అరుణ్ పటేల్ లో ఘనంగా సత్కరించారు.ఈ వేడుకల్లో పాస్టర్ డానియల్ పాస్టర్ సత్య ప్రకాష్ పాస్టర్ అబ్రహం పాస్టర్ డి.మనషే,లక్ష్మి,ధనలక్ష్మి, సంధ్య పాషా అలీ పటేల్ కాలనీ,వాసులు పాల్గొన్నారు.

## సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన దుబ్బగల్ల స్వామి..





**కొల్చారం,డిసెంబర్22(సూర్యరేఖ)** స్థానిక సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన మెదక్ జిల్లా కొల్చారం మండలం కొంగోడు ఇండిపెండెంట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దుబ్బగల్ల స్వామి ఆదివారం నర్సాపూర్ నియోజకవర్గపు ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి కలుస్తానని వెళ్లగా దురదృష్టవశాత్తు తక్షణమే శాలువా కప్పి పార్టీలో చేరాడని, అభియోగాలు నాపై విమర్శలకు దారి తీసాయి. అనంతరం కొంగోడు సర్పంచ్ అభ్యర్థి స్వామి మాట్లాడుతూ...నేను అనుకోకుండా రాజిరెడ్డి,అటు ఎమ్మెల్యే సునీత రెడ్డి దగ్గరికి ఇరువైపులా గ్రామ అభివృద్ధి కోసం వెళ్ళానే మాట్లాడదామని వెళ్లాలని తప్ప ఇటువంటి తప్పుడు ప్రచారాలతో నన్ను కించపరచరాదని గ్రామ అభివృద్ధి నా ద్యేయమని ఇండిపెండెంట్ గానే ఉంటానని మీడియా ముందు వివరించారు.అనంతరం బీఆర్ఎస్ గ్రామ సీనియర్ నాయకులు వేమారెడ్డి పుట్టినరోజు సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి స్వామి కేక్ కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ ప్రజల ఆశీస్సులతో ఎల్లవేళలా నిండు నూరేళ్లు గ్రామానికి సేవ చేసుకుంటూ ఉందామని సర్పంచ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొంగోడు వార్డు మెంబర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# "సూర్యరేఖ" కథనానికి స్పందించిన అధికారులు



**నిజాంపేట,డిసెంబర్22(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో సర్పంచ్ స్థానం బీసీ జనరల్ రాగా ఈసారి దళితులకు ఉపసర్పంచ్ పదవి కేటాయించాలని కొంతమంది గ్రామ పెద్దలు అడగడంతో దళితులను అసభ్యకరంగా దూషించారని దళితులువారి వారి కులవృత్తులకు స్వస్తి పలికిన విషయం తెలిసిందే..ఇట్టి విషయం పై "సూర్యరేఖ" దినపత్రికలో ప్రచురితం కాగా దళిత సంఘాల నాయకులు కలెక్టర్,ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో సోమవారం ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి,గ్రామాన్ని సందర్శించి గ్రామంలో దళితులపై అగ్రవర్ణ కులాలు కుల వివక్ష చూపిస్తున్నారని ఫిర్యాదు రావడంతో గ్రామానికి రావడం జరిగిందన్నారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే గ్రామసభ ఏర్పాటు చేసుకొని అట్టి సమస్యను పరిష్కరించుకోవాలని అలాగే పారిశుద్ధ కార్మికులు గత మూడు రోజుల నుండి విధులకు హాజరు కావడం లేదని వారిని విధులకు హాజరయ్యేటట్లు చూడాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్,ఎస్ఐ రాజేష్,గ్రామ సర్పంచ్ బొమ్మెన మల్లేశం,కార్యదర్శి వెంకట నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణనగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ కు సన్మాన కార్యక్రమం





**సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్-2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,డిసెంబర్22(సూర్యరేఖ)**మిర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ కృష్ణనగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ కు సన్మాన కార్యక్రమం,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్-2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై సీనియర్ సిటిజెన్స్ ను సత్కరించి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి.గోల్లురి అంజయ్య హాజరయ్యారు.ఈ కార్యక్రమం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు,టాస్కా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు ఎం.వి రామచంద్రమూర్తి అధ్యక్షతన జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. సీనియర్ సిటిజన్స్ కు సంబంధించి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ కార్యవర్గం ఎమ్మెల్యే కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్లను శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా తొమ్మిది మంది సీనియర్ సిటిజన్స్ లకు సన్మానం చేయడం జరిగింది.మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య కాలనీ అధ్యక్షులు మోర మల్లారెడ్డి కేఎన్ఎస్సిడబ్ల్యుఏ మాజీ అధ్యక్షులు నర్ర సుఖేందర్ రెడ్డి కేఎన్ఎస్సిడబ్ల్యుఏ ప్రధాన సలహాదారు పి. లక్ష్మారెడ్డి,హేమంత్ రెడ్డి,లయన్ పి.వి.రమణ, కేఎన్ఎస్సిడబ్ల్యుఏ ఉపాధ్యక్షులు అతిథులచే వేదికపైకి ఆహ్వానించబడ్డారు. కేఎన్ఎస్సిడబ్ల్యుఏ, కాలనీ ప్రధాన కార్యదర్శి బి.దేవరాజ్ సంఘం చేపడుతున్న కార్యకలాపాలపై సమగ్ర నివేదికను సమర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ సంక్షేమంపై పలువురు వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.అనంతరం లయన్ అంజయ్య కృతజ్ఞతల తీర్మానాన్ని చేశారు.ఈ సమావేశంలో కేఎన్ఎస్సిడబ్ల్యుఏ ఆర్థిక కార్యదర్శి ఎం.ఎన్. కుమార్,ఉపాధ్యక్షులు ఏ.అంజయ్య తదితర సీనియర్ సిటిజన్స్ విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలన వ్యవహారాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## సంక్రాంతి నాటికి వెయ్యి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి..

## నిర్మాణం పూర్తి చేసుకున్న ఆసుపత్రుల ప్రారంభానికి చర్యలు..

**ఖమ్మం డిసెంబర్22(సూర్యరేఖ)**పంచాయతీ ఎన్నికలు ముగిసినందున పాలన వ్యవహారాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికలను నిబద్ధతతో ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించడంలో మండల ప్రత్యేక అధికారులుగా కీలకపాత్ర పోషించిన జిల్లా అధికారులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్,ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్ గా జిల్లా అధికారులు తనిఖీ చేయాలని,మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.ప్రతి శాఖలో సిబ్బంది సకాలంలో విధులకు హాజరు అయ్యేలా చూడాలని అన్నారు.డి.ఎం.హెచ్. ఓ ,వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సూపరింటెండెంట్ లు తమ పరిధిలోని ఆసుపత్రుల వైద్యుల హాజరు బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని, డ్యూటీ సమయంలో ప్రైవేటు ప్రాక్టీస్ చేయకూడదని, ఇటువంటి సంఘటనలు జిల్లాలో



జరగకుండా అధికారులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి చేతుల మీదుగా మధిర ఆసుపత్రి ప్రారంభోత్సవం జరిగేలా చూడాలన్నారు. కల్లూరు,సత్తుపల్లి ఆసుపత్రులను కూడా త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.హౌసింగ్ శాఖ మంత్రి ఖమ్మం జిల్లా నుంచి ఉన్నారని, రాష్ట్రంలో ప్రథమంగా మన జిల్లా పరిధిలో కనీసం వెయ్యి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అన్నారు.ప్రస్తుతం మన జిల్లాలో 250 ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యాయని, 6,700 ఇండ్లు స్లాబ్ పూర్తి చేసుకొని ఉన్నాయని, వీటిలో కనీసం750 సంక్రాంతి నాటికి ఇండ్లు పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు.డిసెంబర్ 24న విద్యా శాఖ, ఎస్సి,ఎస్టీ,మైనారిటీ,బీసి సంక్షేమశాఖ అధికారుల



తో డిప్యూటీ సీఎం కలెక్టరేట్ లో సమీక్ష చేయనున్నారని,వీటికి సంబంధించిన అధికారులు గురుకుల ప్రిన్సిపాల్ సంపూర్ణ సమాచారంతో సమీక్ష కు హాజరు కావాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏ.ఓ. కారుమంచి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయము





**నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన సర్పంచులు..**

**కౌల్చారం,డిసెంబర్22(సూర్యరేఖ)**స్థానిక సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో విజయం సాధించిన నూతన సర్పంచులు మెదక్ జిల్లా కౌల్చారం మండల వ్యాప్తంగా ముఖ్యంగా కొంగోడు, నాయిని జలాల్పూర్,కొంగోడు,కౌల్చారంవెంకటాపూర్,గ్రామపంచాయతీలలో సర్పంచులు దేవన్నగారి శేఖర్ లంబాడి సింగ్,దుబ్బగళ్ల స్వామి, కన్నబోయిన సుజాత,ఉపసర్పంచులు నాయిని వెంకటనరసింహులు,రాణి సిద్దిరాములు, సత్యనారాయణ పాలకవర్గం ప్రత్యేక అధికారులతో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం నూతన సర్పంచ్ ఉపసర్పంచ్లు మాట్లాడుతూ... గ్రామంలోని సమస్యలను గ్రామ ప్రజలతో కలిసి సమర్థవంతంగా నిర్వహిస్తామని గెలుపోటములు సహజమని అందరినీ కలుపుకొని గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాజీ వార్డు సభ్యులు, గ్రామ ఇరువార్గాల పార్టీ అధ్యక్షులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేమారెడ్డి, కురుమ యాదగిరి,నాయిని రాయన్న, నాయిని లక్ష్మయ్య,గొల్ల పాండరి,గొల్ల ఆగమయ్య, దాసు రాములు,కొప్పుల యేసు రాజు,పంచాయతీ కార్యదర్శులు మౌనిక నగేష్,ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పంచాయతీల నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం..



**ఖమ్మం,డిసెంబర్22(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీలో పంచాయతీ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకారం సోమవారం ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన భూక్యరవీంద్ర నాయక్,ఉపసర్పంచిగా భూక్య కృష్ణ, పాలకవర్గం పాల్గొని ఘనంగా గ్రామ సెక్రెటరీతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు.మాకు ఈ గ్రామ ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఈ గ్రామపంచాయతీని జిల్లా స్థాయిలో అభివృద్ధి చేసి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామపంచాయతీ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామనాయకులు అభిమానులు,ఇందిరామ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## మంచినీటి కనెక్షన్ లేకున్నా శివరేజ్ టాక్స్ కట్టాల్సిందే..

**జీఎం సాయిలక్ష్మి**



**రాజేంద్రనగర్,డిసెంబర్22(సూర్యరేఖ)** జలమండలి అక్రమ మంచినీటి డ్రైనేజీ కనెక్షన్లపై దృష్టి సారించింది.మంచినీటి వినియోగదారులు నీటి బిల్లుతోపాటు శివరేజ్ బిల్లు చెల్లించాల్సి ఉంటుందని జిఎం సాయిలక్ష్మి తెలిపారు. సోమవారం రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ పరిధిలోని ఉప్పరపల్లిలో గల బహుళ అంతస్తుల భవనాల దారులు మంచినీటి కనెక్షన్ లేకపోయినా శివరాజ్ కనెక్షన్ ను వాడుతున్నారు.జలమండలి నిబంధనల ప్రకారం శివరేజ్ పన్ను చెల్లించిన వారికే వినియోగించుకోవాలని ఉంటుంది.ఈ భవనాలకు శివరేజ్ పైప్ లైన్ కనెక్షన్ తొలగించారు.ఇతనికీలలో డీజీఎం జోహార్ అలీ,జెడ్ ఐలు అత్తర్,జావిద్ లు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో నూతన పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవాలు..

**అంబాజీ సంతోష్ ఔదత్ పూర్ సర్పంచ్**




**నాగల్ గిద్ద,డిసెంబర్22(సూర్యరేఖ)** ఔదాత్ పూర్ లో సర్పంచ్ గా అంబాజీ సంతోష్ ప్రమాణ స్వీకారం చేశారు.ఇటీవల నూతనంగా ఏర్పడిన గ్రామ పాలకవర్గాల సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం మండల పరిధిలోని 33 పంచాయతీల గాను 32ఆయా గ్రామాల్లో నూతనంగా గెలుపొందిన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ సర్పంచ్ గా,సెక్రెటరీ వార్డు సభ్యులుగా ఎన్నుకోబడ్డ వారిని సర్పంచ్ తో పాటు వార్డ్ సభ్యులకు ప్రమాణస్వీకారం చేయించారు.కాగా మండల పరిధిలోని కర్రస్ గుత్తిలో గ్రామ పంచాయతీ పాలకవర్గ ప్రమాణస్వీకారం అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది.

## రంగం బంజార్ లో నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకమండలి ప్రమాణ స్వీకారం




**ఖమ్మం,డిసెంబర్22(సూర్య రేఖ) :** తల్లాడ మండలం రంగంబంజారు గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గం గ్రామ కార్యదర్శి పానకాలు ఆధీనంలో సర్పంచ్ ఉప సర్పంచ్,ఎనిమిది మంది వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు.నూతన సర్పంచ్ దేవరపల్లి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ బొల్లిగొర్ల కృష్ణ ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గోవర్ధన్,మాజీ సర్పంచ్ షేక్ హుస్సేన్,బాబు పగడాల,లచ్చిరెడ్డి,గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల్లో బాధ్యతలు చేపట్టిన పాలక వర్గాలు

## సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం..

## ముగిసిన ప్రత్యేక అధికారుల పాలన

**మందమర్రి,డిసెంబర్22(సూర్యరేఖ)**గత రెండేళ్లుగా ప్రత్యేక పాలనాధికారులతో కొనసాగిన పల్లెల్లో సోమవారం కొత్త పాలక వర్గాలు కొలువు తీరాయి. మండలంలోని 10గ్రామ పంచాయతీలకు మూడోవ విడతలో నిర్వహించిన ఎన్నికల్లో ప్రజల చేత నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులు పదవీ ప్రమాణ స్వీకారం చేపట్టారు.మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు నూతన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులతో రాజ్యాంగంపై విశ్వాసం ఉంచుతామని,గ్రామ అభివృద్ధికి పాటు పడతామని దైవ సాక్షిగా ప్రమాణం చేయించారు.పదవీ ప్రమాణం పురస్కరించుకొని ఆయా గ్రామ పంచాయతీలను రంగు రంగుల పూలు, మామిడి తోరణాలతో అలంకరించారు.పండుగ వాతావరణంలో పదవీ ప్రమాణం చేయించారు. అందుగుల పేట సర్పంచ్ ముత్యం రమ, పులిమడుగు సర్పంచ్ బుక్య బుజ్జి,బొక్కలగుట్ట సర్పంచ్ మాసు శ్రీనివాస్ సారంగ పెల్లి సర్పంచ్ బచ్చలి రాములు,శంకరపల్లి సర్పంచ్ పెరుమాండ్ల వెంకటేష్,చిర్రకుంట సర్పంచ్ రామటెంకీ శ్రీలత, ఆదిలపేట సర్పంచ్ నిండుగూరు పున్నం,పోన్నారం సర్పంచ్ పెంచాల మధు,వెంకటాపూర్ సర్పంచ్ సెగ్యం వెంకటేష్, మామిడిగట్టు సర్పంచ్ సుంకరి దివ్యలతో పాటు ఉపసర్పంచ్ లు వార్డ్ సభ్యులతో అధికారులు ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు మాట్లాడుతూ...ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ లుగా గెలిపించారని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాలను అన్ని రంగాల్లో అబివృద్ధి చేస్తామన్నారు. త్రాగునీటి సౌకర్యం మెరుగు పరిచి,రహదారుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వైద్య,ఆరోగ్యం, విద్య,పారిశుద్ధ్యం వంటి అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులను గ్రామస్థులు,పలు రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్,ఎంపిఓ సత్యనారాయణ గ్రామ కార్యదర్శులు వీరేందర్ రాజేష్ కుమార్ హరీష్,ప్రశాంత్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం



గ్రామస్తులు నూతన నాయకులకు పూలమాలలు వేసి,శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు,యువత పెద్దఎత్తున పాల్గొని, ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామస్థులు గెలిచిన అభ్యర్థుల కుటుంబ సభ్యులు, అనుచరులతో సందడి నెలకొంది.గ్రామ భవిష్యత్తు మెరుగయ్యే దిశగా ఈ నాయకులు అడుగులు వేస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల తరువాత పల్లె పగ్గాలు సర్పంచ్ ల చేతికి వస్తుండటంతో ఇక గ్రామఅభివృద్ధి పరుగులు పెడుతుందని గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు.

# జలమండలిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ బిల్ కలెక్టర్లు, మీటర్ రీడర్స్ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి






## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

**హైదరాబాద్,డిసెంబర్22(సూర్యరేఖ)**
హైదరాబాద్ జలమండలిలో గత10-20 సంవత్సరాలుగా నిరంతరంగా పనిచేస్తున్న 673 మంది ఔట్సోర్సింగ్ బిల్ కలెక్టర్లు,మీటర్ రీడర్స్ జీవితాలు ప్రమాదంలో పడ్డాయి.ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.60 ప్రకారం 15,600/- ఈఎస్ఐ,పీఫ్ నవంబర్ 2022 ప్రకారంగానే కొనసాగిస్తున్నారు,కానీ ఇప్పుడు ఎటువంటి జీవో లేకుండా వారిని డైలీ వెజ్ కిందకు మారుస్తూ టెండర్ ని విడుదల చేశారు.దీనిని నిరసిస్తూ జలమండలి ఔట్సోర్సింగ్ బిల్ కలెక్టర్లు మీటర్ రీడర్స్ సోమవారం ఖైరతాబాద్ జలమండలి బోర్డు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.గత నెల 6నుండి ఎన్ని సార్లు వినతి పత్రాలు ఇచ్చిన ప్రణాళిక సంగం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి,ప్రో కోదండరాంలు పలుమార్లు ఎండి అశోక్ రెడ్డికి విన్నవించిన మిటర్ రీడర్స్ ని ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని విజ్ఞప్తి చేసిన ఆ ఉత్తర్వులను పక్కనపెట్టి టెండర్ల విధానం ద్వారా ప్రైవేట్ ఏజెన్సీలకు లాభం చేకూర్చేలా వ్యవస్థను కొనసాగించడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.దానివల్ల చేసిన శ్రమకు తగిన న్యాయం జరగకపోగా కార్మిక హక్కులు పూర్తిగా కాలరాస్తున్నారని అన్నారు.ఏజెన్సీలు బిల్లులు జనరేట్ చేసి లాభాలు పొందుతున్నప్పటికి ఈఎస్ఐ,పిఎఫ్,ఉద్యోగ భద్రత, కనీస వేతనం 15,600వంటి మౌలిక హక్కులు మీటర్ రీడర్లకు అందడం లేదన్నారు. జీవో 60ప్రకారం 15,600 మరియు ఈఎస్ఐ పీఫ్ లను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.వెంటనే ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ ఎంఎ యుడిలో సాక్షన్ పోస్టుల కింద మీటర్ రీడర్స్ ని లెక్కల్లో చూపిస్తూ జీవో విడుదల చేయాలి,673 మంది మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే శాంతియుతంగా కానీ పోరాటాత్మకంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ స్టేట్ జేఏసీ ప్రెసిడెంట్ పులి లక్ష్మయ్య, తెలంగాణ జన సమితి కార్మికశాఖ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్,జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మందాల బాలకృష్ణరెడ్డి,కాలమడుగు రాజేందర్ ప్రైవేట్ ఉద్యోగుల రాష్ట్ర ప్రెసిడెంట్,జహీర్ జిహెచ్ఎంసి రమేష్ ఉపేందర్ మనోజ్ వినోద్ శ్రీకాంత్,సోమిరెడ్డి,రవి,అంజిరెడ్డి,విక్రమ్,మహేందర్ రెడ్డి,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవాలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇలియాస్**

**కామారెడ్డి,డిసెంబర్22(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాలకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్, ఈరవత్రి అనిల్,లు ముఖ్యఅతిథిగా హాజరై,నూతన సర్పంచులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సహకారంతో సమస్యలను పరిష్కరించుకొని గ్రామపంచాయతీలను అభివృద్ధి వేసుకుందాం అన్నారు.గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ప్రజల విశ్వాసంతో ఎన్నికైన సర్పంచులు పక్షపాతం లేకుండా,ప్రతి గ్రామస్తుడికి సమాన న్యాయం చేకూర్చేలా పనిచేయాలని సూచించారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామస్థులకు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేయాలని ఆయన కోరారు. యువత గ్రామాభివృద్ధిలో చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉందని,గ్రామ పంచాయతీలు ప్రజాస్వామ్యానికి పునాదులని మహమ్మద్ ఇలియాస్ అన్నారు. విద్య వైద్యం,తాగునీరు, పారిశుధ్యం రహదారులు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు, గ్రంధాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి,పిసిసి



జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి,అనంతరెడ్డి ఐరేనీ సందీప్,నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు,పంచాయతీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అవినీతి రహిత పాలన అందించడమే నా లక్ష్యం.. సీతారాంనాయక్



**కామారెడ్డి,డిసెంబర్22(సూర్యరేఖ)** ప్రజలకు స్వచ్ఛమైన పారదర్శకమైన అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా పెట్టుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడతానని శబ్దీపూర్ తాండ సర్పంచ్ సీతారాంనాయక్ తెలిపారు.సోమవారం సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.ఉపసర్పంచ్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ...ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ నాయకత్వంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని రవీందర్ నాయక్ తెలిపారు. పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సర్పంచిని ఉపసర్పంచిని కామారెడ్డి తాహసిల్దార్ జనార్ధన్ సన్మానించారు.

## ఉప్పమల్ల విజయలక్ష్మి అనే నేను




**చెన్నూర్,డిసెంబర్ 22(సూర్యరేఖ)** భీమారం మండల కేంద్రంలోని11 గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకరణ ఘనంగా జరిగింది.భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఉప్పమల్ల విజయలక్ష్మి పున్నంచంద్,ఉప సర్పంచ్ గా కోల సత్తమ్మ కిష్టయ్య,ప్రమాణ స్వీకారం చేశారు.స్పెషల్ ఆఫీసర్ ఎంపీ ఓ సతీష్ రెడ్డి సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పమల్ల విజయలక్ష్మి మాట్లాడుతూ తనను సర్పంచ్ గా గెలిపించిన భీమారం గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.భీమారం గ్రామ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని,అభివృద్ధి ధ్యేయంగా నూతన పాలకవర్గం పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమారం గ్రామ ప్రజలు, మండల నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## లక్ష్మి పురం గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**ఖమ్మం,డిసెంబర్22(సూర్య రేఖ) :** తల్లాడ మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ ఇనపనూరి అచ్చమ్మ ఉప సర్పంచ్ బండి బాలశౌరి 8 మంది వార్డు సభ్యులతో సెక్రెటరీ రాజేశ్వరి నూతన పాలకవర్గానికి ప్రమాణస్వీకారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మాజీ సర్పంచ్ ఓబుల సీతారామరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధిలోనే మన్నూర్ తండా గ్రామపంచాయతీ నూతన పాలక వర్గం,సర్పంచ్ భూక్య సౌందర్య ఉప సర్పంచ్ ఉమా,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బానోతు కృష్ణ,గూగులోతు బాల,భూక్య శంకర్,రెడ్డి నాయక్,మాలోతు హుస్సేన్,బానోత్ శీను,ధంజా,గూగులోతు గోపాల్ రావు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## షాపూర్ సర్పంచ్ గా జయశ్రీ జగన్నాథ్ పాటిల్ ప్రమాణస్వీకారం..



**నాగల్ గిద్ద, డిసెంబర్22 (సూర్యరేఖ)**

షాపూర్ సర్పంచ్ జయశ్రీ జగన్నాథ్ పార్టీలను సన్మానం చేస్తున్న అధికారులు

మండల పరిధిలోని షాపూర్ నూతన సర్పంచ్ గా జయశ్రీ జగన్నాథ్ పాటిల్ సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధికి అందరితో కలిసి మెలిసి పనిచేస్తానన్నారు.అనంతరం అధికారుల ఆమెకు శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో మాలింక్ పటేల్ రవికుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేవునిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మాక్ ఎలక్షన్స్



**కామారెడ్డి,డిసెంబర్22(సూర్యరేఖ)** కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా హాజరై ప్రసంగించారు.కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవునిపల్లిలో సోమవారం మాదిరి ఎన్నికలు నిర్వహించడం జరిగింది.గత నెలలో నోటిఫికేషన్ విడుదల చేసి 52మంది విద్యార్థులు నామినేషన్ వేయగా12మంది అభ్యర్థులు పోటీల్లో నిలిచారు. వారందరికీ విద్యార్థుల చేత ఓట్లు వేయించడం జరిగింది.ఈ మొత్తం ప్రక్రియలో ఎన్నికల అధికారులుగా విద్యార్థులు నియమించి ఈ ప్రక్రియ మొత్తం విద్యార్థుల చేతనే నిర్వహించడం జరిగింది.భారత ఎన్నికల విధానం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల విధానం యొక్క సరళి విద్యార్థులకు అవగతం కావడానికి ప్రజాస్వామ్యాన్ని రక్షించుటలో ఓటు పాత్ర తెలియజేయడానికి ఎన్నికలు నిర్వహించామని నిర్వాహకులు సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు గుగులోతు రాజు అశోక్ కుమార్ అన్నారు.మొత్తం ఎన్నికల ప్రక్రియకు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ గా పాఠశాల హెడ్మాస్టర్ గంగా కిషన్ వ్యవహరించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కామారెడ్డి జిల్లా సర్పంచుల ఫోరం మాజీజిల్లా అధ్యక్షులు నెట్టు వెంకట్రావు తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్లు, ఊదొండా రవి,పోలీసు కృష్ణాజీ రావు,చాట్ల వంశీ,సలీం,పిడుగు మమతా సాయిబాబా సుగుణ మహేష్,పందు శ్రీకాంత్, పెద్దోళ్ల శశిధర్ రావు కానకుంట గోవర్ధన్ రాజుపా తదితరులు పాల్గొని విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# నూతన గ్రామ పంచాయతీ పాలక వర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవం

**సోమవారం గ్రామ పెద్దల సమక్షంలో పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు..**

**ప్రత్యేక అధికారి (సూపరిండెంట్)గురు రాజాచారి ప్రమాణం చేయించారు..**






**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్22 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండలం,జిన్నారం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.అనిత,ప్రత్యేక అధికారి గురురాజాచారి చేతుల మీదుగా నూతన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈ.వెంకటేశ్వరమ్మ,ఉప సర్పంచ్ కే. రఘుపతిరెడ్డి,వార్డు సభ్యులు ఏ.బాల్ రాం, ఎం.తిప్పన్న,ఎం.సత్యం,డి.మంగమ్మ,యు. రాకేష్ కే.కైరుక-కాజా డి.చెన్నప్ప ఎన్.గోవిందమ్మ కే. నర్సింలు,వీరిచేత అధికారికంగా ప్రమాణం చేయించడం జరిగింది. తదుపరి నూతన వర్గం బాధ్యతా యుతంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అందులో భాగంగా ప్రత్యేక అధికారి గురురాజాచారి ఈ సందర్భంగా గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల మేరకు మొట్టమొదట బాల్య వివాహాలను అరికట్టాలని, గ్రామంలో అందరూ సహకరించాలని తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు ఎస్.రాజావర్ధన్ రెడ్డి నూతన కార్యవర్గం ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రామాభివృద్ధే లక్ష్యం గా పని చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీల ద్వారా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడంతో పాటు, పారదర్శక పాలనను అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయాలని సూచించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిరెడ్డి మాధవరెడ్డి,దాస్ రెడ్డి, కే.శంకర్ బాబుగౌడ్ కృష్ణయ్యగౌడ్,శ్రీనివాస్ గౌడ్, ఆదిమల్లంగ్ బాబుగౌడ్,డి.భాస్కర్ మాజీ సర్పంచ్ ఎండి కాజా,బిఆర్ఎస్ కాజా,నారాయణ నాయక్ వడ్ల కృష్ణయ్య,వడ్ల వామనమూర్తి,వాకిటి భీమేష్ సభ్యులు తిప్పన్న, సత్యం రాకేష్,చెన్నప్ప నర్సింహులు మంగమ్మ, గోవిందమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉత్తమ ఉద్యోగుల ఎంపిక



**మందమర్రి,డిసెంబర్22(సూర్యరేఖ)** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలో ఇద్దరు అధికారులు,ఇద్దరు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ సోమవారం తెలిపారు.ఉత్తమ అధికారులుగా అండర్ మేనేజర్ కేకే ఓసిపి మామిడి కుమారస్వామి,మెడికల్ సూపరింటెండెంట్ ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్ పి.రాజ్ కుమార్,ఉత్తమ ఉద్యోగులుగా బుడెగ వేణుగోపాల్,ఈపీ ఆపరేటర్ కేకే ఓసిపి, బొల్లపెల్లి శ్రీనివాస్,కోల్ కట్టర్ కేకే 5గని లను ఎంపికైనట్లు ఆయన వివరించారు.ఉత్తమ అధికారులు ఉద్యోగులను ఈనెల 23న (మంగళవారం) జిఎం కార్యాలయంలో జరగనున్న సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో వారిని ఘనంగా సన్మానించడం జరుగుతుందని తెలిపారు.

# వేద మంత్రాలతో సర్పంచ్, వార్డుసభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం



**దామరగిద్ద,డిసెంబర్22(సూర్య రేఖ) :** ప్రజా సేవ చేయడానికి గొప్ప అవకాశం దక్కిందని,అందుకు బాధ్యతలు చేపట్టేందుకు వేద మంత్రాల నడుమ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని నారాయణ పేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామ సర్పంచ్ కావలి గోవిందు అన్నారు.సోమవారం నూతన సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ కావాలి గోవింద్ అధికారుల అధ్యక్షతన తెలంగాణ గీతాన్ని ఆలపించి,అలాగే బాల్యవివాహాలు అరికట్టాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కావలి గోవిందు మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరించి అందుబాటులో ఉంటానని గ్రామ ప్రజలు,యువకులు గ్రామ అభివృద్ధికి సహకరించి గ్రామ అభివృద్దే ధ్యేయంగా కలిసి కట్టుగా వుండాలని విజ్ఞప్తి చేశారని తెలిపారు.అనంతరం సన్మాన కార్యక్రమాలతో పాటు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిష్టప్ప,వార్డు సభ్యులు గౌడ్ బాలప్ప,రమేష్ నరసప్ప హనుమంతు కాజీపురం అంజప్ప మల్కమ్మ భారతమ్మ భాగ్యమ్మ, లావణ్య మాజీ జెడ్పిటిసి లావణ్య రాములు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం




**మంచిర్యాల,డిసెంబర్22(సూర్యరేఖ)** మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మంగళవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణిత ఆచార్యులు డాక్టర్ టి.గంగయ్య విద్యార్థులకు గణితం యొక్క వివిధ రకాల అనువర్తనలు శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన కృషిని వారి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.గణిత దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నరేందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతలు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.హరీష్ కుమార్, డాక్టర్ ఎం. కుమారస్వామి,జే.మహేష్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను..

**అభివృద్ధివైపు అడుగులు వేస్తాను..**

**పైతర నూతన సర్పంచ్ యాబన్నగారి రవితేజరెడ్డి**



**కొల్చారం,డిసెంబర్22(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతర గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన యాబన్నగారి రవితేజ రెడ్డి సోమవారం వార్డు సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సర్పంచిగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు నాపై నమ్మకంతో నన్ను ఆశీర్వదించి పైతర గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పైతర గ్రామ అభివృద్ధి కోసం అడుగులు వేస్తానని రవితేజరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే నా లక్ష్యంగా ఉంటానని,ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆపద్బాంధవుడిగా ఆదుకుంటానని ఆయన అన్నారు.

## నాడు కిరాణా కొట్టుతో జీవనం

**నేడు మన్నూర్ తండా ఉపసర్పంచ్ గా ప్రమాణ స్వీకారం**



**ఖమ్మం,డిసెంబర్22(సూర్య రేఖ) :** తల్లాడ మండల పరిధిలోని మన్నూర్ తండా గ్రామపంచాయతీలో చిన్న కిరాణా కొట్టుతో జీవనం సాగిస్తున్న మాలోతు ఉమ ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఉపసర్పంచ్ పదవిని దక్కించుకున్నారు.ఇంత కాలం చిన్న కిరాణా కొట్టుతో తన కుటుంబ జీవనం సాగిస్తున్న తనకు ఎటువంటి జీవనాధారం లేదని వివరించారు.ప్రజాసేవకై గ్రామ ప్రజలు ఎన్నికలలో గెలిపించి ఇచ్చిన ఉప సర్పంచ్ పదవి తమ గ్రామ ప్రజలకు సేవ చేసుకునే అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధికి,సర్పంచ్ సౌందర్యతో కలసి నా వంతు కృషిగా అభివృద్ధి చేస్తానని వివరించారు.తనను ఎన్నికల్లో గెలిపించిన తనకు ఈ హోదా ఇచ్చిన గ్రామ నాయకులు,గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఈనెల 23న "మీ డబ్బు,మీ హక్కు"పై ప్రత్యేక అవగాహనా సదస్సు..

**క్లెయిమ్ చేసుకొని బ్యాంక్ పొదుపు సొమ్ము కోసం ఈ నెల 31వరకు స్పెషల్ డ్రైవ్.**

**నారాయణపేట జిల్లా కలెక్టర్**



**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్ 22 (సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ పరిదిలో ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బుమీ హక్కు"అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకొని ఆర్థిక పరమైన ఆస్తులు(సొమ్ము) సమస్యను పరిస్కరించేందుకు చేపట్టిన కార్యక్రమ 31 వారుకు కొనసాగుతుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఒక ప్రకటనలో తెలిపారు.క్లెయిమ్ చేసుకోని బ్యాంక్ పొదుపులు,ఇన్సూరెన్స్ ఖాతాలు,తదితరాలు క్లెయిమ్ చేసుకొనేందుకు వీలు కల్పించాలనే లక్ష్యంతో ఆర్బిఐ,సెబీ,ఐఆర్డిఏ బాంకులు ఉమ్మడి శి బిరాలు నిర్వహిస్తాయిని ఇందులో బాగంగా ఈ నెల 23వ తారీకున (మంగళవారం) నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం11.00 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు శిబిరం నిర్వహించనట్లు కలెక్టర్ తెలిపారు.బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకొని డిపాజిట్ల వివరాలు ఆర్బిఐ ఉద్గం వెబ్సైట్ ద్వారా పొందవచ్చని, క్లెయిమ్ చేసుకొని ఆర్థిక పరమైన ఆస్తులు వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు శిబిరంలో బ్యాంక్ శాఖ,భీమా సంస్తని, సంప్రదించవచ్చని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# డివిజన్ల విభజన ప్రక్రియలో అవకతవకలు

**హైకోర్టును ఆశ్రయించిన బీజేపీ నాయకులు**



**రాజేంద్రనగర్,డిసెంబర్21 (సూర్యరేఖ)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన డివిజన్ విభజన ప్రక్రియలో అనేక అవకతవకలు జరిగాయని ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమైన నిర్ణయాలు తీసుకున్నారని నారగూడెం మల్లారెడ్డి,పొన్నామోని మల్లేష్ యాదవ్ సొల్కర్ రెడ్డి,విజయ్ కుమార్,దేవర శ్రీనివాస్, మధుకర్ రెడ్డి,గౌరిగే రాజు,అడ్వకేట్స్ ఆంటోనీ రెడ్డి,అవినీష్ రావు,లు అన్నారు.ఈ మేరకు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత డివిజన్ విభజన ప్రజల అభిప్రాయాలు, స్థానిక వాస్తవాలు,భౌగోళిక పరిస్థి తులు,జనాభా ప్రమాణాలను పరిగణనలోకి తీసు కోకుండా చేపట్టబడిందని పిటిషన్‌లో వివరించి నట్లు తెలిపారు.ఈ విభజన వల్ల ప్రజలకు పరిపాలనా ఇబ్బందులు,అభివృద్ధి అసమానతలు ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యంలో గంద రగోళం ఏర్పడే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. అలాగే సంబంధిత నిబంధనలు చట్టపరమైన విధానాలను పూర్తిగా పాటించకుండా డివిజన్ విభజన చేపట్టడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు.ఈ అంశంపై తక్షణమే స్టే విధించాలని ప్రజల ప్రయోజనాలను కాపాడే విధంగా సరైన మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టును కోరినట్లు వివరించారు. ప్రజల హక్కులు,స్థానిక స్వయంపాలన వ్యవస్థ బలోపేతం కోసం ఈ న్యాయపోరాటం కొనసాగుతుందని ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు తాము కట్టుబడి ఉన్నామని వివరించారు.

# గణితంపై ఆసక్తి పెంచుకోవాలి

**గణితం ఆలోచన విధానాన్ని పెంపొందిస్తుంది..**
**శ్రీవిద్యానికేతన్ హైస్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం..**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**







**రాజేంద్రనగర్,డిసెంబర్22(సూర్యరేఖ)** గణిత శాస్త్ర అభివృద్ధికి శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలు చిరస్మరణీయమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.సోమవారం శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ దినోత్సవాన్ని శ్రీవిద్యానికేతన్ హైస్కూల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ తో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...గణితం ఆలోచన విధానాన్ని పెంపొందిస్తుందని,అర్థం చేసుకుంటే గణితంలో అంతులేని మార్కులు సాధించవచ్చని తెలిపారు.గణితం నాగరికతకు అద్దంలాంటిదన్నా రు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన గొప్ప గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందిస్తాయని వివరించా రు. శ్రీనివాసరామానుజన్ జీవిత చరిత్ర గొప్పతనాన్ని ఆయన విద్యార్థులకు వివరించారు. నిత్య జీవితంలో గణితానికి ఎంతో ప్రాధాన్యం ఉన్నదని తెలిపారు. పాఠశాలలో స్వయంగా విద్యార్థి విద్యార్థునులు నిర్వహించిన గణిత క్విజ్‌లు,గణిత నమూనాల ప్రదర్శన సమస్య పరిష్కార కార్యక్రమాలు,సంఖ్యలతో వినోదాత్మక కార్యకలాపాలు విద్యార్థులను రోబో ఆన్సర్ చేసే విధానం పాఠశాలలో అందర్నీ విశేషంగా ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ గణిత ప్రతిభను ప్రదర్శించగా,ప్రత్యేకంగా తయారు చేసిన గణిత నమూనాలు అందరి ప్రశంసలను పొందాయి.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యా యులు,శ్రీనివాస రామానుజన్ గణిత రంగంలో చేసిన అమూల్యమైన కృషి ప్రపంచానికి ఆదర్శమని తెలిపారు.గణిత శాస్త్రం విద్యార్థుల తార్కిక ఆలోచనా శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు ఆత్మవిశ్వా సాన్ని పెంచుతాయని అన్నారు.అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు గణిత శాస్త్ర ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ,గణితాన్ని భయపడకుండా ఆసక్తితో నేర్చుకోవాలని సూచించారు.కార్యక్రమం చివరలో పాఠశాల యాజమాన్యం బోయ లక్ష్మన్,నాగలక్ష్మి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ఎం.ప్రభాకరాచారి,ప్రధాన కార్యదర్శి జి.శ్రవణ్ కుమార్,ట్రెజరర్ ఎస్.ఆర్.రజినీకాంత్ ఏ.యాదగిరి ఎండీ వాజీద్,కరుణాకర్, మనోహర్ కిరణ్,మధుసూదన్ రావు,రాజేంద్రప్రసాద్ స్థానిక నాయకులు ఉప్పల్ శ్రీను,సునీల్,బాలరాజ్ యాదవ్,ఉపాధ్యాయులు శ్రీనాథ్ హారిక సౌజన్యలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో ముందుంటా

**ప్రజలకు అందుబాటులో ఉంటా..**
**చిన్న ఘన్పూర్ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి**



**కొల్చారం,డిసెంబర్22(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామ నూతన సర్పంచ్ గా చందాపురం మధుసూదన్ రెడ్డి సోమవారం సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సర్పంచ్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజా సేవలో ముందుంటా ప్రజలకు అందుబాటులో ఉంటా ప్రజలకు ఏ సమస్య వచ్చినా అనునిత్యం పోరాడుతా అని మధుసూదన్ రెడ్డి తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం నా శాశక్తుల కృషి చేస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని ప్రమాణస్వీకారంలో తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని,గ్రామాన్ని అభివృద్ధి పథకంలో నడిపించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు.ప్రమాణస్వీకారంలో ఉప సర్పంచ్ గా అంకమ్మ నరసింహులు,గ్రామ వార్ సభ్యులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉద్యోగులకు హెచ్ఆర్ఏ పెంపుకు కృషి

**టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు**



**మంచిర్యాల,డిసెంబర్22(సూర్యరేఖ)** టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మంగళవారం మంచిర్యాల జిల్లాకు విచ్చేసిన సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి,పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ తో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ... మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అయినా సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పనిచేసే ప్రతి ఉద్యోగికి 17శాతం హెచ్ఆర్ఏ ఇవ్వడానికి ఫైనాన్స్ డిపార్ట్మెంట్ తో చర్చించి తొందర్లోనే వచ్చే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీనికిగాను రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ సానుకూలంగా స్పందించి అతి తొందరలోనే ఫైనాన్స్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి 17శాతం హెచ్ఆర్ఏ ఇవ్వడానికి కృషి చేస్తానని తెలిపారు. దీనికిగా ను మంచిర్యాల టిఎన్జీవో పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు రాంకుమార్, తిరుపతి,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుమార్, తదితరులు పాల్గొన్నారు

## తండ్రి ఆశయాలే మాదారి..గడ్డం వెంకటస్వామి సేవల బాటలోనే నడుస్తాం

**ట్యాంక్‌బండ్‌లో 11వ వర్ధంతికి నివాళులు అర్పించిన గడ్డం వినోద్ వెంకటస్వామి**



**బెల్లంపల్లి,డిసెంబర్22(సూర్యరేఖ)** కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా)11వ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ...తన తండ్రి గడ్డం వెంకటస్వామి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి,ఆయన సేవలు,సత్యనిష్ట,పేదల పక్షపాతం ఎల్లప్పుడూ మనకు మార్గదర్శకమని గుర్తుంచుకోవాలి,ఆయన చూపిన దారి,ఆశయాలే మా దారి,అదే బాటలో నడుస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో నేతలు కూడా గడ్డం వెంకటస్వామి సేవలను స్మరించుకుని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

## రూ.3.5 కోట్లతో మంచినీటి సమస్యకు పరిష్కారం..

**ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్యయాదవ్**



**రాజేంద్రనగర్,డిసెంబర్21(సూర్యరేఖ)** బండ్లగూడ జాగీర్ సర్కిల్ పరిధిలోని ఏడవ డివిజన్ లోని పద్మశ్రీ హిల్స్ కాలనీ ప్రజల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడం సంతోషంగా ఉందని మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు.సోమవారం సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రూ.3.5 కోట్ల నిధులతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కు నిధులు మంజూరు చేయడంతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్,ఉమామహేశ్వర్,ప్రతాప్ రెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా అయ్యప్ప బ్రహ్మోత్సవాలు..

**నేడు ఆరట్టు ఊరేగింపు..**



**రామాయంపేట,డిసెంబర్22(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు భక్తుల నామస్మరణలు,సంప్రదాయ పూజల నడుమ అట్టహాసంగా కొనసాగుతున్నాయి.గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా సాగిన ఈ ఉత్సవాలు నేడు చివరి రోజుకు చేరుకోగా,ప్రధాన ఆకర్షణగా 'ఆరట్టు'ఊరేగింపు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఆలయ కమిటీ పేర్కొంది. సోమవారం నిర్వహించిన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఉదయం మృత్యుంజయ హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించగా,మహిళల కుంకుమార్చనలు భక్తి వాతావరణాన్ని మరింత ఉట్టిపడేలా చేశాయి.అనంతరం సింగారి మేళం నడుమ పట్టణ పురవీధుల గుండా జరిగిన ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం,పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి.ఉత్సవాల్లో భాగంగా తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విస్తృతంగా అన్నప్రసాద ఏర్పాట్లు చేశారు. క్రమబద్ధమైన ఏర్పాట్లతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ బ్రహ్మోత్సవాలకు ప్రముఖులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత్ రావు,బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అయ్యప్ప స్వామి కృపతో ప్రజలందరికీ ఆరోగ్యం శాంతి,సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.మొత్తంగా రామాయంపేటలో జరుగుతున్న అయ్యప్ప బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తూ పట్టణానికి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.నేటి 'ఆరట్టు' ఊరేగింపుతో ఉత్సవాలు వైభవోపేతంగా ముగియనున్నాయి.

# నమ్మి ఓటు వేసిన ప్రజలకు న్యాయం చేయాలి



పాలమాకుల గ్రామ నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,డిసెంబర్22(సూర్యరేఖ)** నమ్మి ఓటు వేసిన ప్రజలకు న్యాయం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ మండలం,పాల్మాకుల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ ప్రమాణస్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద జరిగిన ఈ వేడుకలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ ఉపసర్పంచ్,వార్డు సభ్యుల చేత ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు ఎమ్మెల్యే నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్,ఉపసర్పంచ్ వార్డు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాభివృద్ధిలో సర్పంచ్,ఉప సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమని,ఎన్నికలు ముగిశాక అందరూ కలిసికట్టుగా గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించాలని కోరారు.పాల్మాకుల గ్రామానికి అవసరమైన సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం ఉంటుందని,నిధుల మంజూరులో ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ,నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,వివిధ వార్డుల సభ్యులు,గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం అనంతరం ఎమ్మెల్యేని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

## రామయంపేటలో శ్రీఅయ్యప్ప పుష్కర బ్రహ్మోత్సవాలు.. అంగరంగ వైభవంగా రెండవ రోజు కొనసాగాయి....





స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మారుమోగిన రామయంపేట..
కేరళ ఆభరణాలతో అయ్యప్పస్వామి ఊరేగింపు
రామయంపేటలో భక్తి వెలువ..

**రామాయంపేట,డిసెంబర్22(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ప్రథమ పుష్కర బ్రహ్మోత్సవాలు భక్తుల జయజయ ధ్వానాలతో ఘనంగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ మహోత్సవాల్లో భాగంగా నేడు రెండవ రోజు కార్యక్రమాలు విశేష ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పల్లె జితేందర్ గౌడ్ గురుస్వామి. మర్కు నగేష్ గురుస్వామి,లు కేరళ రాష్ట్రం నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన అయ్యప్ప స్వామివారి పవిత్ర ఆభరణాలతో శ్రీమంకాలమ్మ దేవాలయం నుండి పట్టణ పురవీధుల గుండా వైభవోపేత ఊరేగింపు నిర్వహించారు. సంప్రదాయ వేషధారణలు మంగళ వాయిద్యాలు,హారతులతో సాగిన ఈ ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఊరేగింపు సాగినంతసేపు పట్టణమంతా “స్వామియే శరణం అయ్యప్ప” నామస్మరణతో మారుమ్రోగింది.ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్,మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అయ్యప్పస్వామి కృపతో సమాజంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను,భక్తి భావాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.ఉత్సవాల్లో భాగంగా వివిధ పూజా కార్యక్రమాలు హెూమాలు భజనలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.



బ్రహ్మోత్సవాల ముగింపు రోజున ప్రత్యేక అభిషేకాలు,మహా అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.మొత్తంగా రామాయంపేట పట్టణంలో జరుగుతున్న శ్రీ అయ్యప్ప స్వామి పుష్కర బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తూ రాష్ట్రస్థాయి ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములతో పాటు పట్టణ ప్రజలు మహిళలు చిన్నారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామపంచాయతీ సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం







**రామాయంపేట,డిసెంబర్22(సూర్యరేఖ)** రామాయంపేట మండలంలో సోమవారం మండల వ్యాప్తంగా ఉన్న16గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం సభ్యులచే ప్రమాణ స్వీకారం చేపట్టారు.సర్పంచ్ మరియు ఉపసర్పంచ్,వార్డు సభ్యులను వివిధ పార్టీ నాయకులు శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు.ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచుల వివరాలు గ్రామాల వారిగా ఇలా ఉన్నాయి.దంతేపల్లి మస్కూరి బాలరాజ్ పర్వతాపూర్ తార్యనాయక్,కిషన్ తండా చౌహన్ రాణి,జమ్లాతాండ బన్సీనాయక్,కాట్రియాల కొత్త స్రవంతి రాజేందర్ లక్ష్మాపూర్ గొల్లపల్లి నవీన్ గౌడ్ తోనిగండ్ల మల్లన్నగారి శివకుమారి ఝాన్సీ లింగాపూర్ మానెగల రామకిష్టయ్య ఆక్కన్నపేట బక్కయ్యగారి యాదగిరి,ప్రగతి ధర్మారం బండారి శ్రీనివాస్ గౌడ్,శివాయపల్లి పెండల మమత,సుతార్ పల్లి మద్దూరి సునీల్,ఆర్.వెంకటాపూర్ ఉమ సంజీవరెడ్డి కోనాపూర్ వెంకట్రామిరెడ్డి రాయాలాపూర్ గట్టు సుశీల,దామరచెరువు దుంపల గీతాంజలిలు పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు మాట్లాడుతూ. భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం విధేయత చూపిస్తానని ప్రమాణం చేసి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కారానికి తాము కృషి చేస్తామని తెలిపారు.గ్రామ అభివృద్ధికి తోడ్పాటుగా గ్రామస్థులు కూడా తమవంతు పూర్తి సహకారం సలహా సూచనలు తమకు ఎప్పుడు అందించాలని వారు తెలియపరచారు.ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆహార వ్యాపార నిర్వహకుల కొరకు ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ. నమోదు,లైసెన్స్ మేళా..

జిల్లా ఆహార తనిఖీ అధికారి వాసురామ్




**మంచిర్యాల,డిసెంబర్ 22(సూర్యరేఖ)** నేడు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మొదటి అంతస్తులు గల ఆహార భద్రతాశాఖ కార్యాలయం లో రాష్ట్ర ఆహార కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వహకుల కొరకు ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ.నమోదు, లైసెన్స్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఆహార తనిఖీ అధికారి వాసురామ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ.చట్టం ప్రకారం ప్రతి ఆహార వ్యాపారి లైసెన్స్/రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని, లేని వారికి చట్ట ప్రకారం రూ.5 లక్షల జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు.లైసెన్స్/రిజిస్ట్రేషన్ కొరకు ఆధార్ కార్డు, పాన్ కార్డు జిఎస్టి,ట్రేడ్ లైసెన్స్,రెంటల్ అగ్రిమెంట్ తీసుకొని రావాలని తెలిపారు ఇతర వివరాల కొరకు 6300384625 నెంబర్ లో సంప్రదించవచ్చుని, జిల్లాలోని వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## శ్రీచైతన్య పాఠశాలలో గణిత దినోత్సవం..



**మందమర్రి,డిసెంబర్22(సూర్యరేఖ)** పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం రమేష్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఎం.రమేష్ మాట్లాడుతూ... భారతీయ గణిత శాస్త్రానికి శ్రీనివాస రామాను జన్ అమూల్యమైన సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు.గణిత ఉపాధ్యాయులకు విద్యార్థులు సన్మానం చేశారు.కార్యక్రమంలో డీన్ రవి,ప్రైమరి ఇంచార్జి నూకల సునీతా,గణిత ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య,చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్,ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజులు అభినందించారు. పాఠశాల డీన్ రవి ప్రైమరీ,ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత,తిరుమల,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ వ్యాపార సంఘం ఎన్నికలపై విచారణ చేపట్టాలి..

వ్యాపారస్తుల సంక్షేమ సంఘం పోటీదారుడు మాయ రమేష్



**మందమర్రి,డిసెంబర్ 22(సూర్యరేఖ)** మందమర్రి మార్కెట్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఎన్నికల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని, ఎన్నికలపై సమగ్ర విచారణ చేపట్టాలని మార్కెట్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అభ్యర్థి, పోటీదారుడు మాయ రమేష్ డిమాండ్ చేశారు. పట్టణ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అధ్యక్ష ఎన్నికల్లో అనేక అక్రమాలు,నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని,ముందుగా నిర్ణయించిన ఒప్పందాల ప్రకారం ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయబద్ధంగా జరగాల్సి ఉండగా,కొన్ని వర్గాల వ్యక్తులు అక్రమ పద్ధతులకు పాల్పడి ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేశారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ఓటర్ జాబితాలో అక్రమ మార్పులు చేయడం,నిర్ణీత గడువు తర్వాత కొత్త ఓట్లు చేర్చడం, కొందరికి నిబంధనలకు విరుద్ధంగా ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. గతంలో షాపులు నడిపి పూర్తిగా మూసివేసిన షాపుల పేరుతో సభ్యత్వాలు ఇచ్చారని,అదేవిధంగా కోన్ని షాప్ లో షాప్ ఓనర్ తో పాటు వర్కర్స్ కు ఓటు హక్కు కల్పించారని మండిపడ్డారు.ఒకే వ్యక్తికి రెండు ఓట్లు కల్పించారని, ఎన్నికలకు ముందు రోజు వరకు అక్రమ సభ్యత్వాలు చేపట్టి ఓటు హక్కులు కల్పించి నప్పటికి,ఓటరు జాబితాలను ఎక్కడ ప్రదర్శించకుండా ఇష్టారాజ్యం గా వ్యవహరించారన్నారు.ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయం జరిగే వరకు తాను న్యాయపోరాటం కొనసాగిస్తానని అవసరమైతే అతి త్వరలో కోర్టును ఆశ్రయిస్తానని ఆయన స్పష్టం చేశారు.




## ఫన్నీగా శర్వానంద్ కొత్త మూవీ టీజర్

గత కొన్నేళ్లుగా సరైన హిట్ అనేదే లేక ఇబ్బంది పడుతున్న తెలుగు హీరో శర్వానంద్.. ల్యాంగ్ గ్యాప్ తర్వాత ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. 'నారీ నారీ నడుమ మురారి' పేరుతో తీసిన సినిమా.. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలోకి రానుంది. తాజాగా టీజర్ రిలీజ్ చేసి ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇందులో శర్వా సరసన సంయుక్త, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటించారు. 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకుడు. అనిల్ సుంకర నిర్మించారు. టీజర్ చూస్తుంటే కామెడీ బాగానే ఉంది. విజువల్స్, మ్యూజిక్ కూడా ఆకట్టుకునేలా అనిపించాయి. కాకపోతే సంయుక్త, నరేశ్, సునీల్ డబ్బింగ్ ఏదో తేడాగా అనిపించింది. ఆఫీస్‌లో ఓ అమ్మాయిని ప్రేమించిన హీరో, హీరోయిన్‌తో పెళ్లికి సిద్ధమవుతాడు. కానీ ఇతడి టీమ్ లీడర్‌గా మరో హీరోయిన్ వస్తుంది. ఈమెకి హీరోకి గతంలో లవ్ స్టోరీ ఉంటుంది. మరి ఇద్దరు హీరోయిన్లలో హీరో ఎవరిని పెళ్లి చేసుకున్నాడనేదే స్టోరీలా అనిపిస్తుంది. సంక్రాంతి బరిలో దీనితో పాటు చాలా సినిమాలు ఉన్నాయి. జనవరి 9న ప్రభాస్ 'రాజాసాబ్' రానుంది. ఇదే రోజున తమిళ డబ్బింగ్ మూవీ 'జననాయగణ్' పోటీలో ఉంది. 10వ తేదీన మరో తమిళ డబ్బింగ్ సినిమా 'పరాశక్తి' విడుదల కానుంది. 12వ తేదీన 'చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు', 13న రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 14న నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' రిలీజ్ కానున్నాయి. మరి వీటితో పోటీపడి శర్వా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాడో చూడాలి?

## అగ్రెసివ్‌గా రష్మిక మందన్నా.. మైసా ఫస్ట్ గ్లింప్స్ వచ్చేస్తుంది




కన్నడ భామ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ మైసా పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. రష్మిక మందన్నా ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో కనిపించనున్నట్టు హింట్ ఇచ్చేశారు మేకర్స్. తాజాగా మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. మైసా ఫస్ట్ గ్లింప్స్‌ను డిసెంబర్ 24న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని పోస్టర్లతో తెలుస్తోంది. మైసా సినిమాతో ఝఘఱఅఎతీఝ్రాబశ్రీశ్రీవ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో పాన్ ఇండియా మార్కెట్‌ను షేక్ చేసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా ఎలా మెప్పించబోతున్నదన్నది ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తుండగా.. కల్కి 2898 ఏడీ చిత్రానికి పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ లాంచ్ చేసి హైప్ క్రియేట్ చేస్తున్నాడు. కేరళలోని అథిరప్పిల్లీలో షూటింగ్ షురూ అయినట్టు ఇప్పటికే మేకర్స్ అప్‌డేట్ అందించారు.

## ప్రభాస్ సలార్ మేనియాకు రెండేళ్లు..

### సీక్వెల్ కోసం వెయిటింగ్ ఇక్కడ!

బాహుబలి ఫ్రాంచైజీ తర్వాత ప్రభాస్ కెరీర్‌లోవన్ ఆఫ్ ది బెస్ట్ యాక్షన్ థ్రిల్లర్‌గా నిలిచే చిత్రం సలార్ కేజీఎఫ్ ఫేం డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ మూవీ ఫ్రాంచైజీగా వస్తున్న విషయం తెలిసిందే. 2023 డిసెంబర్ 22న థియేటర్లలో విడుదలైన బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. మరోవైపు సలార్ ఓటీటీ ప్లాట్‌ఫాంలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కాగా సలార్ మేనియా మొదలై నేటితో రెండేళ్లు పూర్తయింది. సలార్ 2 నా బెస్ట్ వర్క్‌లో ఒకటిగా నిలుస్తుందని ఓ ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ చెప్పడంతో.. పార్ట్ 2పై అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. నేటికి అన్‌స్టాపబుల్‌గా మూవీ లవర్స్‌లో సలార్ స్పిరిట్ కొనసాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సలార్ 2 (శౌర్యాంగపర్వం) వార్ త్వరలోనే మొదలు కానుందని వార్తలు వస్తుండగా.. సలార్ 2 సీక్వెల్ అప్‌డేట్ కోసం వెయిటింగ్ ఇక్కడ.. క్లారిటీ ఇవ్వండి అంటూ మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు నెట్టింట కామెంట్స్ పెడుతున్నారు. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందనే దానిపై మాత్రం మేకర్స్ ఇప్పటిదాకా ఏం హింట్ ఇవ్వకుండాసైలెన్స్‌ను మెయింటైన్ చేస్తూ వస్తున్నారు. మరి సలార్ రెండేళ్లు పూర్తయిన సందర్భంగానైనా సీక్వెల్‌పై ఏదైనా ప్రకటన చేస్తారేమో చూడాలి. సలార్ హిందీ వెర్షన్ టెలివిజన్ ప్రీమియర్– 2024 జాబితాలో 30 మిలియన్లకుపైగా వ్యూయర్స్‌తో టాప్ 3 స్థానంలో నిలిచింది. మరోవైపు డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో గత ఎనిమిది నెలల నుంచి టాప్ 10లో ట్రెండింగ్‌లో నిలిచింది. సలార్ మరోవైపు 2024 జులై 5న జపనీస్ భాషలో విడుదలైంది. సలార్ జపనీస్ వెర్షన్ ఎబశ్రీబ జీఝజూఖఅ లో స్ట్రీమింగ్ అవుతోంది. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగాడ జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ , బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రల్లో పోషించారు. హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ తెరకెక్కించారు.




## అప్పుడే అజయ్‌దేవ్‌గన్ దృశ్యం 3 హిందీ రిలీజ్ డేట్ లాక్

మాలీవుడ్‌లో తెరకెక్కి పలు భాషల్లో విడుదలై టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఫ్రాంచైజీ దృశ్యం మలయాళంలో క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వచ్చిన ఈ మూవీకి జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించాడు. ఈ ఫ్రాంచైజీలో దృశ్యం 3 కూడా వస్తోన్న విషయం తెలిసిందే. మోహన్ లాల్ మీనా లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న దృశ్యం 3 షూటింగ్ కూడా పూర్తి చేసుకుంది. కాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌పై క్లారిటీ రాకముందే.. దృశ్యం 3 హిందీ వెర్షన్‌పై అదిరిపోయే అప్‌డేట్ అందించారు మేకర్స్. అజయ్ దేవ్‌గన్, శ్రియా శరణ్ కాంబోలో వస్తోన్న మూడో పార్టు రిలీజ్ డేట్‌ను ఎవరూ ఊహించని విధంగా లాక్ చేశారు మేకర్స్. దృశ్యం 3ను 2026 అక్టోబర్ 2న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం హిందీ వెర్షన్ షూటింగ్ కొనసాగుతుంది. ఈ మూవీలో టబు, రజత్ కపూర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అభిషేక్ పాఠక్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని స్టార్ స్టూడియోస్ సమర్పణలో పనోరమ స్టూడియోస్ సమర్పిస్తోంది. కాగా దృశ్యం 3 ఒరిజినల్ వెర్షన్ థియాట్రికల్, డిజిటల్ రైట్స్ కలిపి ఏకంగా రూ.350 కోట్లు పలికాయని మాలీవుడ్ సర్కిల్‌లో ఓ వార్త ఇప్పటికే హల్ చల్ చేస్తోంది. జార్జ్‌కుట్టీ (మోహన్ లాల్ పాత్ర) ఫ్యామిలీ చుట్టూ తిరిగే కథతో తెరకెక్కిన దశ్యం ఫ్రాంచైజీలో వచ్చిన రెండు పార్టులు ఇప్పటికే బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. ఫస్ట్ పార్ట్ థియేటర్‌లో విడుదలవగా.. రెండో పార్టు ఓటీటీలో విడుదలైంది. ఆశీర్వాద్ సినిమాస్ దశ్యం 3ని తెరకెక్కిస్తోంది.






## 'కాంచన 4'లో కొత్త అందం.. చాన్స్ ఇచ్చిన రాఘవ లారెన్స్

సౌతిండియా నుంచి వచ్చి దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్న నటి మీరా రాజ్. ఆమె తాజాగా నటించిన చిత్రం 'సన్ ఆఫ్' ఇప్పటికే మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు భారీ రెస్పాన్ వస్తోంది. ఈ మూవీలో మీరా చేసిన తన పాత్రకు.. ఆమె స్వయంగా తెలుగులో డబ్బింగ్ చెప్పింది. ఉత్తర భారతీయురాలైనా, స్వచ్ఛమైన తెలుగు ఉచ్చారణతో డైలాగులు చెప్పి ఫ్యాన్స్‌ను ఆశ్చర్యపరిచింది. తాజాగా ఈ బ్యూటీ మరో క్రేజీ ఆఫర్ కొట్టేసింది. పాన్ ఇండియా చిత్రం కాంచన 4లో కీలక పాత్రలో నటించబోతోంది. ఈ మూవీలో పూజా హెగ్డే, రాఘవ లారెన్స్, నోరా ఫతేహి లాంటి స్టార్ నటీనటులతో కలిసి నటించడం మీరా రాజ్‌కు బిగ్ ఛాన్స్‌గా చెప్పుకోవచ్చు. ఈ మూవీ డైరెక్టర్ రాఘవ లారెన్స్‌పై మీరా రాజ్‌కు అపారమైన గౌరవం ఉంది."నా మీద నమ్మకం ఉంచి ఈ పాత్ర ఇచ్చినందుకు లారెన్స్ గారికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఆయన నుంచి నాకు ఎప్పుడూ పూర్తి సపోర్ట్ లభిస్తోంది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నా శక్తినంతా పెట్టి పనిచేస్తున్నాను" అని మీరా భావోద్వేగంగా చెప్పింది. ఇంకో విశేషం ఏమిటంటే.. ఈ చిత్రంలో తన పాత్రను మరింత సహజంగా మలచుకోవడానికి మీరా ప్రస్తుతం తమిళ భాషను కూడా నేర్చుకుంటోంది. పాత్ర కోసం కొత్త భాషను నేర్చుకోవడమే కాకుండా, సంస్కృతి, మేనరిజమ్స్‌ను అర్థం చేసుకునే ప్రయత్నం చేయడం ఆమె ప్రొఫెషనలిజానికి నిదర్శనం. ఇప్పుడున్న స్పీడ్ చూస్తుంటే రాబోయే రోజుల్లో సౌత్ స్క్రీన్‌పై మీరా రాజ్ స్టార్ హీరోయిన్‌గా ఎదగడం ఖాయంగా కనిపిస్తోంది.



## రిలీజ్‌కు ముందే ఛాంపియన్ రికార్డ్.. భారీ ధరకు ఓటీటీ డీల్.!

శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా వస్తోన్న పీరియాడికల్ యాక్షన్ చిత్రం ఛాంపియన్. బ్రిటీష్ కాలంలో జరిగిన బైరాన్‌పల్లి గ్రామంలో జరిగిన ఘటన నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించారు. ఇటీవలే ట్రైలర్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌లో అంచనాలు పెంచేసింది. ఈ మూవీ ట్రైలర్‌ను గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ట్రైలర్ రిలీజ్ తర్వాత ఈ మూవీపై బజ్ మరింత పెరిగింది. రిలీజ్‌కు ముందే ఈ సినిమా ఓటీటీ రైట్స్ భారీ ధరకు అమ్ముడైనట్లు తెలుస్తోంది. దాదాపు రూ.45 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించారు. ఈ సినిమా ఓటీటీ హక్కులు దాదాపు రూ.16 కోట్లకు డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. పెద్ద స్టార్స్ లేకపోయినా ఈ రేంజ్‌లో డీల్ సెట్ చేశారంటే మామూలు విషయం కాదు. ఇప్పటికే రోషన్ మరో సినిమాకు రెడీ అయిపోయినట్లు టాక్ వినిపిస్తోంది. కాగా.. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించారు. ఈ మూవీని వైజయంతి మూవీస్, స్వప్న సినిమాస్ బ్యానర్లపై నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా ఈ నెల 25న విడుదల కానుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,